# వార్త

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



ఆదివారం 25, జూన్ 2023 16 పేజీలు


## నేడు ఢిల్లీకి పొంగులేటి



2లో...

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖారారైన నేపథ్యంలో ఢిల్లీలో మంగళవారం రాహుల్ గాంధీ సమక్షంలో కీలక భేటీ జరగనుంది. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రమే పొంగులేటి ఢిల్లీకి పయనమవనున్నారు. ఈ నెల 26న జరుగనున్న భేటీలో పొంగులేటిని రాహుల్ గాంధీ పార్టీలోకి ఆహ్వానించనున్నారు. ఈ సందర్భంగా జులై 2న ఖమ్మంలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభకు రాహుల్, ప్రియాంక గాంధీలకు పొంగులేటి ఆహ్వానం పలకనున్నారు. ఈ సభలో పొంగులేటి అధికారికంగా కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు.

## చక్రబంధంలో.. పొంగులేటి



2లో...

**ముఖ్య అనుచరులపై కేసుల నమోదు**

**నిన్న మువ్వా.. నేడు తుళ్లూరి బ్రహ్మయ్య**

**పాత కేసులు తిరగదోడుతున్న పోలీసులు**

**అరెస్టులకు రంగంలోకి దిగిన ప్రత్యేక టీమ్‌లు**

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరులపై రోజుకో కేసు నమోదవుతూనే ఉంది. డీసీసీబీ చైర్మన్‌గా పనిచేసిన కాలంలో పలు అక్రమాలకు పాల్పడ్డారన్న నెపంతో మువ్వా విజయ్ బాబుపై

## ముందస్తు.. చర్యలేవీ?

-వర్షాలు సమీపిస్తున్నా.. వరదలపై సమీక్ష మరిచిన ప్రభుత్వ యంత్రాంగం

-మే చివరి వారంలో జరగాల్సిన వరదలపై ముందస్తు జాగ్రత్తల సమావేశం నేటికి జరగలేదు

-దశాబ్ధి ఉత్సవాల సందడిలో వరదలపై ముందస్తు చర్యలు మరిచిన జిల్లా యంత్రాంగం ..?

-జిల్లా మంత్రి, ప్రభుత్వ విప్ తక్షణమే రాబోయే వరదలకు ముందస్తు చర్యలు చేపట్టాలి

-గత వరదల్లో ప్రభుత్వ హామీలు కాగితాలకే పరిమితం

భద్రాచలం, ప్రభాతవార్త :

ఉమ్మడి సమైఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ రాష్ట్రంలో కూడా ముందస్తు వరదలను ఏ విధంగా ఎదుర్కోవాలి .. ఎటువంటి చర్యలు తీసుకోవాలని అనే అంశాలపై జిల్లా, డివిజన్, మండల స్థాయి



2లో..

## తీరనున్న గిరిజనుల దశాబ్దాల కల



2లో..

-ఈ నెల 30 నుండి గిరిజనులకు పోడు పట్టాలు పంపిణీ

-భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో పోడు పట్టాలు పంపిణీ చేయనున్న మంత్రులు హరీష్‌రావు, పువ్వాడ

-పట్టాల పంపిణీ అనంతరం పోడు రైతులకు కూడా రైతు బంధు సహాయం

-స్పష్టం చేసిన రాష్ట్ర రవాణా శాఖమంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :

అటవీ భూములను సాగుచేసుకుని బతుకుతున్న గిరి పుత్రులకే ఆ భూములపై హక్కులు కల్పిస్తూ ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాల మేరకు జూన్ 30 నుండి పోడు పట్టాలు పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర రవాణా శాఖమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. అటవీ భూములపై ఆధారపడిన వారికి భూ యాజమాన్య హక్కులు కల్పించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని పేర్కొన్నారు. గతంలోనే దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తి చేసిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 4,06,369 ఎకరాలకు గాను 1,51,146 పోడు

## గ్రూప్-4 పరీక్షకు పకడ్బందీ ఏర్పాటు చేయాలి

**పరీక్షల నిర్వహణపై అదనపు కలెక్టర్ మధుసూధన్ సమీక్ష**



ఖమ్మం,జూన్ 24, ప్రభాతవార్త:

జూలై 1న నిర్వహించే గ్రూప్ -4 పరీక్షల నిర్వహణపై పూర్తి అవగాహనతో







# ముందస్తు చర్యలేవి ....?

(మొదటి పేజీ తరువాయి..)

అధికారులతో జిల్లా ఇంచార్జ్ మంత్రి, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మే చివరి లేదా జూన్ మొదటివారంలో రివ్యూ మీటింగ్ నిర్వహించడం పరిపాటిగా కొనసాగుతుంది. కానీ జూన్ మాసం చివరి దశకు చేరి రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు మొదలైన నేటి వరకు వరదలపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో భాగంగా రివ్యూ మీటింగ్ నిర్వహించకపోవడంపై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణలో బిజీగా ఉండడమా ... రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా పాలన యాంత్రంతంగం గాలికి వదిలేయడమా ...? వరద ప్రభావిత ప్రాంతాలపై చిన్న చూపా ..? రివ్యూ మీటింగ్ నిర్వహించడంలో జిల్లా అధికారుల నిర్లక్ష్యమా ...? గత వరదల్లో ఇచ్చిన హమీలను నెరవేర్చకపోవడమా ..? అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### -ముందస్తు చర్యలేవీ ...

భద్రాద్రికొత్తగూడెం జిల్లా వరద ప్రభావిత ప్రాంతాలైన పినపాక మండలం మొదలుకొని, గోదావరి నది పరివాహక ప్రాంతమైన మణుగూరు, అశ్వాపురం మండలాలతో పాటు భద్రాచలం పట్టణం, భద్రాచలం డివిజన్‌లోని దుమ్ముగూడెం, చర్ల, మండలాల ప్రజలు, అధికారులు జూన్ మాసం మొదలవుతుందంటే గోదావరి వరదల వల్ల జరగబోయే అరిష్టాన్ని గుర్తు తెచ్చుకుని భయాందోళనకు గురవుతారు. ప్రజలు ఎటువంటి ఆందోళనకు గురి కాకుండా మేమున్నాం .. మీ ప్రభుత్వం ఉంది .. మీ అదికార యంత్రాంగం ఉంది .. ఎటువంటి విపత్తునైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తూ మే మాసం చివరిలో కానీ, జూన్ మాసం మొదటి వారంలో కానీ గోదావరి వరదలు సమీపిస్తే తీసుకోవాల్సిన ముందస్తు చర్యల కోసం మంత్రి ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ అన్ని ప్రభుత్వ శాఖ అధికారుల యంత్రాంగంతో రివ్యూమీటింగ్ నిర్వహించి ఎక్కడెక్కడా ముందస్తు చర్యలు తీసుకోవాలన్న దానిపై సమీక్షిస్తారు. ఇందులో ప్రధానంగా వరదల వలన అనేక గ్రామాలకు రహదారులు జలదిగ్బంధంగా మారి ప్రజా రవాణా స్థంభిస్తుంది. దీని దృష్టిలో పెట్టుకుని ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా నిత్యావసర సరుకులను (బఫర్ స్టాక్) మూడు మాసాలకు సరిపడగా నిల్వ ఉంచడం, ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని పీహెచ్‌సీలకు ముందస్తు మందులు ఏర్పాటు చేయడం, దీర్ఘకాలిక రోగులను, గర్భిణీ స్త్రీల గురించి గణాంకాలు తయారు చేసి వర్షాలు పడితే రోడ్డు మార్గాలు సరిగా లేని వారిని పీహెచ్‌సీలకు తరలించడం, వరద ప్రభావిత ప్రాంతాలలో విధులు నిర్వహించాల్సిన అధికారుల జాబితాను తయారు చేయడం వారిని తగిన సూచనలు తెలియజేయడం వంటి అనేక ముందస్తు జాగ్రత్తలపై సమీక్షలు నిర్వహిస్తారు. కానీ ఈ సంవత్సరం ఇంతవరకు వర్షాలు సమీపిస్తున్నా .. బఫర్ స్టాక్‌లు ఏర్పాటు చేయడం కానీ, ప్రజల అత్యవసర సేవలకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు కానీ మొదలు పెట్టకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుంది.

### -గత వరదల్లో ప్రభుత్వ హామీలు కాగితాలకే పరిమితం

జూన్ మాసం వచ్చిందంటే ... గోదావరి నదికి వరద నీరు చేరుతుంటుంది. జూన్, జూలై, ఆగష్టు, సెప్టెంబర్ మాసాలలో గోదావరి ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు ఉపనదులు పొంగి వరదలు సమీపించడం ప్రతి సంవత్సరం జరిగే ప్రక్రియ. గత సంవత్సరం జూన్ నెల నుండే అధిక వర్షాలతో గోదావరి జలకళను సంతరించుకుంది. జూలై 13 నుండి ఎగువ ప్రాంతాలలో కురిసిన భారీ వర్షాలకు భద్రాచలం వద్ద వరదలు మొదలై మొదటి ప్రమాద స్థాయికి చేరుకుని క్రమక్రమంగా పెరుగుతూ గోదావరి చరిత్రలో కనివిని ఎదురని రీతిలో జూలై 15వ తారీఖు అర్ధరాత్రి 2 గంటలకు 71.3 అడుగులకు చేరుకుని యావత్ తెలుగు రాష్ట్రాలను భయాందోళనకు గురిచేసింది. ఇంతటి ఉపద్రవం సంబవించి వేలది కుటుంబాలు నిరాశ్రయులై కట్టుబట్టలతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో తలదాచుకున్నారు. వరదల తగ్గుముఖం అనంతరం సాక్షాత్తు ముఖ్యమంత్రి భద్రాచలం చేరుకుని వరద ప్రభావిత ప్రాంతాలైన భద్రాచలం గోదావరి తీర ప్రాంతాన్ని పునరావాస కేంద్రాలను పరిశీలించి వరద నష్టం అంచనాలతో నివేదిక తయారు చేశారు. అనంతరం జిల్లా అధికారులతో, పాత్రికేయులతో సమావేశం నిర్వహించి ఇకపై వరద ప్రభావంకు ప్రజలు గురికాకుండా తీసుకుంటున్న చర్యలను, వరద ప్రభావిత ప్రాంత ప్రజలను ఏ విధంగా ఆదుకుంటున్నారో తెలియజేశారు. తరువాత రోడ్డు మార్గంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం, మణుగూరు, పినపాక మీదుగా ములుగు జిల్లా ఏటూరునాగారం చేరుకుని స్థానిక ఐటిడిఏ కార్యాలయంలో అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించి రాబోయే కాలంలో ఎటువంటి వరదల విపత్తు సంబవించిన ప్రజలకు గానీ, పంటలకు గానీ హానీ జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని, దానికి అవసరమైన నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. భద్రాచలానికి రక్షణ కవచమైన కరకట్టను పటిష్ట పరుస్తూ పట్టణంలో ఎటువంటి వరద నీరు చేరకుండా కరకట్టను పొడిగిస్తాయని, స్లూయిస్‌లను పట్టిష్ట మరమ్మత్తు చర్యలు చేపడతామని అన్నారు. అంతేకాకుండా వరద తాకిడికి గురవుతున్న సుభాష్‌నగర్, అశోక్‌నగర్ కాలనీ, విస్తా కాంప్లెక్స్ రెవెన్యూ కాలనీ వంటి ముంపు కాలనీల ప్రజలను భద్రాచలంలోని మెరక ప్రదేశంలో రూ.1000 కోట్లతో పునరావాస కాలనీలను నిర్మించి ముంపు నుండి శాశ్వత విముక్తి కల్పిస్తామని హామీ ఇచ్చారు. దాని అనుగుణంగా సెప్టెంబర్ 03,2022న క్యాబినెట్ మీటింగ్‌లో 2016 ఇండ్ల నిర్మాణానికి ఆమోద ముద్ర కూడా వేశారు. అనంతరం హరీ బుర్రిగా భద్రాచలంలోని కొత్తమార్కెట్, వ్యవసాయ మార్కెట్ ప్రాంతాలను గుర్తించి ఇండ్ల నిర్మాణం చేపడతామని ప్రణాళిక తయారు చేశారు. ఇది జరిగి సుమారు 8 నెలలు కావస్తున్నా వాటి ఉలుకు, పలుకు లేదు. ఇది కూడా గతంలో భద్రాద్రి రామాలయ అభివృద్ధికి రూ.100 కోట్ల ఉత్తుత్తీ హామీలో చేరినట్లులనే ప్రతిపక్షాలు ఎద్దేవా చేస్తున్నాయి. ఈ విధంగా సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రాచలానికి అనేక పర్యాయాలు, అనేక హామీలిచ్చి కాగితాలకే పరిమితం చేసి ఆచరణ సాధ్యం కాకపోవడంతో ప్రభుత్వంపై ఈ ప్రాంత ప్రజలకు

నమ్మకం సన్నగిల్లుతుందని స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య విమర్శిస్తున్నారు. సాక్షాత్తు అసెంబ్లీ సాక్షిగా భద్రాచలం పట్టణ సమస్యలపై, ముంపు ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పర్యాయాలు గళమెత్తినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి వరకు వరదలపై సమీక్ష సమావేశం నిర్వహించకపోవడంపై జిల్లా అధికారుల తీరును తప్పు బట్టారు.

### -క్షేత్రస్థాయిలో వరదలు నేర్పిన గుణపాఠాలు ఎన్నో ...

గత సంవత్సరం జూలై, ఆగష్టు, సెప్టెంబర్ నెలలో సంబవించిన గోదావరి ఉగ్రరూపం దాల్చి సంబవించిన వరదలకు ముంపు ప్రాంత ప్రజలతో పాటు, వరదల్లో పనిచేసిన అధికారులు అనేక గుణపాఠాలు నేర్చుకున్నారు. జూన్ మాసం మొదలైందంటే నేటికి అనేక మంది మండల స్థాయి అధికారులకు నిద్రపట్టడం లేదంటే అతిశయోక్తి కాదు. ఎప్పుడు వరదలు సంబవిస్తాయో .. ఎటువంటి సవాళ్ళను ఎదుర్కోవాలో అని నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. అవకాశం ఉంటే వరదలు సమయానికి ముందే బదిలీపై కానీ, సెలవుపై కానీ వెళ్ళాలని కొంతమంది వరద ప్రభావిత మండల అధికారులు ప్రయత్నిస్తున్నారని సమాచారం. ఇందులో ప్రధానంగా ప్రభాతవార్త వద్ద కొంతమంది అధికారులు తమ ఆవేదనను ఈ విధంగా వెలుబుచ్చుకున్నారు. వరద ప్రభావిత సమయంలో ముంపు కాలనీ వాసులను పునరావాస కేంద్రాలకు తరలించడం, వారికి అవసరమైన భోజనం వంటి వసతులను కల్పించడం, రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయడం, నిత్యావసరాలను తరలించడం, పారిశుధ్యానికి అవసరమైన ఏర్పాట్లు చేయడం వంటి అనేక ఏర్పాట్లు చేయడంలో స్థానిక అధికారులు ఆ మండలాల్లో ఉన్న హోటల్స్, హోల్ సెల్ వ్యాపారస్తులు, హమాలీలు, రవాణా కోసం వాడే వాహనాల యజమానులకు ముందస్తుగా నగదు చెల్లించాల్సి ఉంటుంది. అలా చెల్లించడానికి అవసరమైన నగదును మండల పరిధిలో ఉన్న అధికారుల పరిచయాలను ఉపయోగించి వ్యాపారులతో ముందస్తుగా పెట్టుబడులు పెట్టిస్తారు. అట్టి నగదు గత వరదల్లో మంజూరు చేయడంలో ప్రభుత్వం జాప్యం చేయడంపై స్థానిక పెట్టుబడి దారుల నుండి అధికారులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారు. అంతేకాకుండా వరదల సమయంలో అనారోగ్యంతో ఆసుపత్రి పాలైన అధికారులు అనేక మంది ఉన్నారు. ఇవన్ని దృష్టిలో ఉంచుకుని వరదల్లో పనిచేయడం కన్నా సెలవుపై వెళ్లడం మంచిదని అనేక మంది అధికారులు ఆలోచిస్తున్నట్లు సమాచారం.

# చక్ర బంధంలో పొంగులేటి

(మొదటి పేజీ తరువాయి..)

ఇటీవల సీఐడీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో ఆయన అరెస్టుకు సైతం సీఐడీ సిద్ధమవుతోంది. అదలా ఉండగా తాజాగా పొంగులేటి ప్రధాన అనుచరుడైన తుళ్లూరి బ్రహ్మయ్యపై కూడా పాత కేసుకు సంబంధించి న్యాయస్థానం అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. గత ఏడాది జూన్ 29న అశ్వాపురంలో ఓ భూ వివాదం గొడవలో బ్రహ్మయ్యపై దాడి జరిగిన విషయం విధితమే. అయితే ఇరు వర్గాల ఫిర్యాదుల మేరకు అప్పట్లో కేసులు కూడా నమోదు కాగా తాజాగా ఆయనపై అరెస్ట్ వారెంట్ జారీ అవడంతో ఏ క్షణమైనా ఆయనను పోలీసులు అరెస్ట్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరో రెండు రోజుల్లో అధికారికంగా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్న సమయంలోనే ఆయన ప్రధాన అనుచరుల అరెస్టుకు అటు సీఐడీ విభాగం, ఇటు స్థానిక పోలీసులు రంగంలోకి దిగడం సర్వత్రా చర్చనీయాంశమైంది. రాజకీయ కక్షల నేపథ్యంలోనే పొంగులేటి అనుచరులపై వరుస కేసులు నమోదు చేస్తున్నారన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

# తీరనున్న గిరిజనుల దశాబ్దాల కల

(మొదటి పేజీ తరువాయి..)

రైతులకు పట్టాలు ఇవ్వనున్నారు. ఈ మేరకు అత్యధికంగా పోడు ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,51,195 ఎకరాలకుగాను 50,595 మంది గిరిజనులకు మంత్రి హరీష్ రావుతో కలిసి పువ్వాడ అజయ్‌కుమార్ పట్టాలు అందించనున్నారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా అదే రోజు పోడు భూముల పట్టాలు నియోజకవర్గాల వారీగా కలెక్టర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో పోడు పట్టాలను రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు అందించనున్నట్లు మంత్రి పువ్వాడ తెలిపారు. పోడు పట్టాల పంపిణీతో భూముల అన్యాక్రాంతానికి చెక్ పెట్టాలని సర్కారు నిర్ణయించిందని, తమకమతాల చుట్టూ ఉన్న ఫారెస్టు భూముల రక్షణ సదరు పట్టాదారులకే అప్పగిస్తుందని, తద్వారా ఆక్రమణలకు అవకాశం లేకుండా కట్టడి చేయడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో అటవీ భూముల పరిరకణే ధ్యేయంగా అటవీ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసిందని అన్నారు. పోడుకు పట్టాలు ఇచ్చిన తర్వాత ఇకపై అంగుళం భూమి ఆక్రమ ణలకు గురి కాకుండా పక్కాగా చర్యలు తీసుకునేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, దశాబ్దాల పాటు పోడు భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ పట్టాల కోసం ఎదురు చూస్తున్న పోడు రైతుల కలను సీఎం కేసీఆర్ సాకారం చేసారని రాష్ట్రవ్యాప్తంగా పోడు రైతులు అందరి తరుపున మంత్రి పువ్వాడ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పెండింగ్ కేసులను పరిష్కరించేలా కృషి చేయాలి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**



**కొత్తగూడెం లీగల్, జూన్ 24 - ప్రభాతవార్త:**

జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అటవీ, ఎక్సైజ్ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. అధికారులకు వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేశారు. పోలీసు అధికారులతో పెండింగ్ కేసులలో కేసు ప్రాపర్టీ డిపాజిట్ వెంటనే అమలు జరపాలని పాత కేసులను త్వరితగతిన విచారించేందుకు సాక్షులను ప్రవేశపెట్టాలని సూచించారు. ఎక్సైజ్ కేసులలో వారెంట్‌లను అమలు పర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్జిలు భానుమతి, ఆడెపు నీరజ, బత్తుల రామారావు, ఏ.సుచరిత, డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్ అశోక్ చక్రవరినత, అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ టీఎం కరంచంద్, డీఎస్పీ రెహమాన్, సీఐలు కరుణాకర్, రమేష్‌కుమార్, అబ్బయ్య, పాల్గొన్నారు.

# గ్రూప్-4 పరీక్షకు పకడ్బంధీ ఏర్పాటు చేయాలి

సమర్ధవంతంగా నిర్వహించేందుకు సంసిద్ధంగా ఉండాలని అధనపు జిల్లా కలెక్టర్ ఎన్. మధుసుధన్, తెలిపారు. శనివారం ఐడిఓసీ సమావేశ మందిరంలో పరీక్షల కేంద్రాల సూపరిండెంట్‌లు , లైజన్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పరీక్షల నిర్వహణకు 163 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, 49,781 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. జూలై 1న జరిగే పరీక్షలు ఉదయం 10 గంటల నుండి 12.గంటల వరకు, మధ్యాహ్నాం 2.30 గంటల నుండి సాయంత్రం 5. గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. టి.ఎస్.పి.ఎస్.సి నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు ఖచ్చితంగా పాటించాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు అనుమతించే ముందు వారి వద్ద సెల్ ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ లేకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేయాలన్నారు. ఇన్విజిలేటర్లకు కూడా సెల్ ఫోన్‌లు అనుమతించవద్దని తెలిపారు. మరో రెండు రోజులలో లైజన్, ఆఫీసర్లు, చీఫ్ సూపరిండెంట్‌లతో సమీక్షించడం జరుగుతుందన్నారు. ముందుగా పరీక్షా కేంద్రాలను పరిశీలించి వసతులను, సీసీ కెమెరాలు పనితీరును పర్యవేక్షించాలన్నారు. అభ్యర్థులకు ప్రశ్నాపత్రాలు , ఓఎం ఆర్ షీట్‌లను ఇచ్చే సమయంలో అభ్యర్థులకు బిల్డింగ్ విధానంపై అవగాహన కల్పించాలన్నారు. బిల్డింగ్‌లో ఏ మాత్రం పొరపాటు జరిగాన పరిగణలోకి తీసుకోవడం జరగదన్న విషయాన్ని తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. శిరీష, పరీక్షా విభాగం సూపరిండెంట్ మదన్ గోపాల్, ఎగ్జామినేషన్ చీఫ్ సూపరిండెంట్లు ,లైజన్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# అటవీ శాఖ సిబ్బంది సస్పెండ్

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

అటవీ శాఖ సిబ్బంది సస్పెండ్ అయిన సంఘటన ఇరవెండిలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి ... మండల పరిధిలోని ఇరవెండి బీట్‌లో అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్లాంటేషన్ పనులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో తొలగించిన కలప విషయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన సెక్షన్ అధికారి వీరన్న, బీట్ అధికారి లోకనాధంను విధుల నుండి తొలగిస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

# సూర్యాపేటకు చేరుకున్న భట్టి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర

ప్రభాతవార్త, సూర్యాపేట

కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్ష నాయకుడు మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర శనివారం రాత్రి సూర్యాపేట పట్టణానికి చేరుకుంది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఆయన చేపట్టిన యాత్రకు వెదిరెవారిగూడెం వద్ద ఘన స్వాగతం పలికారు. బోనాలు, కోలాటాల ప్రదర్శన నిర్వహిస్తూ స్వాగతించారు. అదే విధంగా టిపిసిసి ప్రచార కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భట్టికి స్వాగతం పలికారు. 25, 26 తేదీలలో



సూర్యాపేట నియోజకవర్గంలో పలు గ్రామాల్లోని ఈ యాత్ర కొనసాగనుంది. యాత్ర విజయవంతానికి పార్టీ శ్రేణులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు భట్టి విక్రమార్క ఈ యాత్రను



చేపట్టారు. ఆయనకు స్వాగతం పలికిన వారిలో డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, నాయకులు కొప్పుల వేణారెడ్డి, గోపాల్‌రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బైరు శైలేందర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతన జీవోను అమలు చేయాలి

కోదాడ రూరల్, జూన్ 24 ప్రభాతవార్త

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతన జీవోను అమలు చేసి నెలకు రూ. 25 వేలు వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన మధ్యాహ్న భోజన కార్మికుల పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభం అనంతరం మధ్యాహ్న భోజన కార్మికులు పిల్లలకు భోజనం వడ్డిస్తున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం శ్రీదేవా స్వచ్ఛంధ సేవా సంస్థ అనే కొత్త సంస్థను తీసుకువచ్చి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గత 20 సంవత్సరాలుగా పోరాటం చేసి స్వచ్ఛంధ సేవా సంస్థలను వెనక్కి తరిమినా మళ్లీ వాటిని తీసుకువచ్చి కార్మికులపై



రుద్దడం, తీవ్రమైన చర్య అన్నారు. ప్రభుత్వం సంవత్సరానికొక కొత్త మెను తీసుకువచ్చి కార్మికులను ఇబ్బంది పెడుతుందన్నారు. దీంతో పాటు పెరుగుతున్న ధరలకనుగుణంగా మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతన చట్టంతో పాటు మెను చార్జీలు పెంచాలన్నారు. గత 20 ఏళ్లుగా మధ్యాహ్న భోజనానికి వంట గదులు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. మధ్యాహ్న భోజనం తయారీని స్వచ్ఛంధ సేవా సంస్థలకు అప్పగించే విధానాన్ని రద్దు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారన్నారు. ఈ సమావేశంలో మధ్యాహ్న కార్మిక సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గురజాల తిరపమ్మ, సుంకర అన్నపూర్ణమ్మ, రామానుజమ్మ, నాగలక్ష్మి, రమణ, పద్మ, సుజాత, సైదమ్మ, కర్ల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలి

కోదాడ టౌన్, జూన్ 24 ప్రభాతవార్త

ముదిరాజ్ కులస్తుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తించిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని ప్రభుత్వం వెంటనే బర్తరఫ్ చేసి ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు బుడిగ అంజయ్య, భాష బోయిన భాస్కర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో హుజూరాబాద్‌లో మీడియాలో పనిచేస్తున్న అజయ్‌ను దుర్భాషలాడడంతో పాటు ముదిరాజ్ కులంను అసభ్య పదజాలంతో ధూషించిన కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యం ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులను పక్కనపెట్టి ఇటువంటి వ్యక్తులకు పదవులు ఇచ్చి కులాల మీద, జాతుల మీద అహంకారంతో దూషించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముదిరాజ్ కులస్తుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తించిన కౌశిక్‌రెడ్డి వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ కులస్తులందరికీ క్షమాపణలు చెప్పాలని, ప్రభుత్వం వెంటనే అతడిని ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా రానున్న రోజుల్లో కౌశిక్‌రెడ్డిని అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మూసి శ్రీనివాస్, తేనె ధనుంజయ, చాపల శ్రీను, రామయ్య, సారగండ్ల సత్తయ్య, వీరబాబు, ఎల్లయ్య, తోకల మల్సూరు, అల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# యువత సమాజ మార్పు కోసం పోరాడాలి

ప్రభాతవార్త, సూర్యాపేట

దేశంలో అనేక రుగ్మతలు కొనసాగుతున్నాయని, ఈ వ్యవస్థ మార్పు కోసం యువత పోరాడాలని న్యాయవాది భద్రయ్య అన్నారు. ప్రగతిశీల యువజన సంఘం జిల్లా 8వ మహాసభలు శనివారం జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమయ్యాయి. మహాసభకు ముందు పివైఎల్ అరుణ పతాకాన్ని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య ఎగురవేశారు. ఈ సందర్భంగా యువజన ఉద్యమంలో అమరత్వం పొందిన అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మహాసభలో న్యాయవాది భద్రయ్య మాట్లాడుతూ దేశంలో 36 కోట్లకు పైగా యువతరం ఉన్నదని, ఆ యువతరాన్ని నేటి పాలకులు పక్కదారి పట్టిస్తూ వారి మెదళ్లలో పాశ్చాత్యపు సంస్కృతి భావజాలాన్ని ఎక్కిస్తున్నారని విమర్శించారు. యువతరానికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులుగా అనేక అవతారాలు ఎత్తుతున్నారని, దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే భాధ్యత వహించాలన్నారు. యువత శక్తియుక్తుల్ని దేశ అవసరాలకు ఉపయోగించాల్సిన భాధ్యత పాలకులపై ఉందన్నారు. అమరవీరుల అడుగుజాడల్లో యువతరం పయనించాలని కోరారు. పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కునుకుంట్ల సైదులు నివేదికను ప్రవేశపెట్టగా ప్రతినిధులు చర్చించి ఆమోదించారు.

## రైతుబంధు, పిఎం కిసాన్ కోసం రైతులు దరఖాస్తు, ఈకెవైసి చేసుకోవాలి

### మండల వ్యవసాయాధికారి సైదానాయక్

మాడ్గులపల్లి, జూన్ 24 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పంట పెట్టుబడి ఆర్థికసహాయం రైతుబంధు, కేంద్రం అందిస్తున్న పిఎం కిసాన్ కోసం రైతులు దరఖాస్తులు ఈకేవైసి చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్ అన్నారు. శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుబంధు పథకం కింద అందించే పంట పెట్టుబడి ఆర్థిక సహాయం పొందేందుకు జూన్ 16లోపు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన ప్రతి ఒక్కరూ ఈనెల 25 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ పథకం కింద అందించే ఆర్థిక సహాయం పొందేందుకు రైతులు ఈనెల 30వ తేదీ వరకు తప్పనిసరిగా ఈకేవైసి చేసుకోవాలని సూచించారు. ఈకేవైసి చేసుకొని రైతులకు డబ్బులు జమకావని సూచించారు. రైతుబంధు కోసం దరఖాస్తుతోపాటు పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంకు ఖాతా పుస్తకం, ఆధార్ కార్డుజిరాక్స్‌లతో పాటు సెల్‌ఫోన్ నంబర్‌కు సంబంధించిన ఏఈఓలకు అందజేయాలని తెలిపారు. ఈసమావేశంలో లక్ష్మీచిరుమర్తి మాడ్గులపల్లి కన్నెకల్ క్లస్టర్ ఏఈఓలు లావణ్య దేవనాయక్ వేణుగోపాల్ ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

## మహిళపై పలువురు వ్యక్తుల దాడి



వైరా,జూన్24,ప్రభాతవార్త:

వైరా మండలం గొల్లపూడి గ్రామంలో ఓ కేసు విషయంలో తమపై అక్రమంగా కేసు పెట్టారని గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు మహిళపై దాడి చేశారు. ఈ సంఘటనలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. గొల్లపూడి గ్రామంలో పాలిమెట్ల బోసు అనే రైతుకు చెందిన ఇటీవల వరిగడ్డి వాము దగ్ధం అయింది. రైతు పాలిమెట్ల బోసు తమపై కక్షపూరితంగానే గ్రామానికి చెందిన వ్యక్తులు తన గడ్డిని దగ్ధం చేశారని గ్రామానికి చెందిన పలువురు అనుమానితులపై పోలీస్‌స్టేషన్‌లో రైతు ఫిర్యాదు చేశాడు. దీంతో కక్ష పెంచుకున్న కొత్తపల్లి సాయికృష్ణ, రాజేష్, రమేష్, వెంకటేశ్వర్లు అనే వ్యక్తులు తన సన్నిహితులతో కలిసి బోస్ ఇంటిపై దాడి చేసి బోసు భార్య జయను తీవ్రంగా గాయపరిచారు. ఘర్షణను అడ్డుకోబోయిన మరో ఇద్దరు వ్యక్తులను కర్రలతో దాడి చేసి గాయపరిచారు. ఈ సంఘటనపై వైరా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## పిచ్చికుక్క దాడిలో ఎనిమిది మందికి గాయాలు

నేలకొండపల్లి, జూన్ 24 ప్రభాతవార్త:





రాజేశ్వరపురం గ్రామంలో శనివారం సాయంత్రం పిచ్చికుక్క దాడిలో 8మందికి గాయాలైనాయి. గాయపడిన వారిని నేలకొండపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రాథమిక చికిత్సలు జరిపిన తర్వాత మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు.

## బలహీనవర్గాల అభ్యున్నతియే లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం



గార్ల, జూన్24 ప్రభాతవార్త:

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతియే లక్ష్యంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందని బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్రకార్యదర్శి రావుక విమల్‌కుమార్ అన్నారు. మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను కరపత్రాలతో మండల అధ్యక్షులు జశ్వంత్ ఠాకూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు భవిష్యత్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ నియంతపోకడలకు ప్రజలు విసిగివేసాగిపోయారని, రాష్ట్రంలో బిజెపి సుపరిపాలనను రాష్ట్రప్రజలు కోరుకుంటున్నారని, రానున్నది బిజెపి ప్రభుత్వమేనని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు జస్వంత్ ఠాకూర్, జిల్లా నాయకులు జంపాలశ్రీను, మండల నాయకులు వెంగళి బుచ్చిబాబు, దేవా, చిరంజీవి, లక్ష్మయ్య, తదితరులున్నారు.

# ఎమ్మెల్సీ కౌషిక్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

## అనుచిత వ్యాఖ్యలపై మధిరాజ్ సంఘాల నిరసన

## ఎమ్మెల్సీ ధిష్టిబొమ్మ దహనం చేసిన ముధిరాజ్ నేతలు



**వరంగల్ జూన్24 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌషిక్ రెడ్డి ముధరాజ్ జర్నలిస్ట్ అజయ్‌ను కిడ్నాప్ చేసి ముధిరాజ్ జాతిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసనగా శనివారం ఖిలా వరంగల్ 37వ డివిజన్ తూర్పుకోటలో ముధిరాజ్ కులస్థుల ఆధ్వర్యంలో పాడి కౌషిక్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సంధర్భంగా ముధిరాజ్ నేతలు మాట్లాడుతూ పాడి కౌషిక్ రెడ్డికి పాడె కట్టెరోజులు దగ్గర పడ్డాయని భేషరతుగా ముధిరాజ్ సంఘానికి క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలో ఏ గల్లీలో తిరగలేవని నీ అహాంకారాన్ని తగ్గించి రాజకీయంగా సమాధి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమలో ముధిరాజ్ పెద్ద మనుష్యులు సిరబోయిన సారంగపాణి, ఎల్లయ్య, సుధాకర్, మేకల కుమార్, రమేశ్, కిషోర్, పిట్టల కిరణ్, మొద్దు సూరయ్య, బోయిని రామస్వామి, ప్రసాద్, అల్లం కేశవ్, పెసరు కుమార్, గంగరబోయిన కోటి, జెటబోయని జనార్ధన్, నర్సింగం, కొలువుల శ్రీనివాస్, బంగారి రయాకర్, మొద్దు వేణు, సిరబోయిన సూరయ్య, బోళ్ల కిరణ్, గంగరబోయిన శ్రీనివాస్, సంగర బోయిన రామకృష్ణ, ఇప్ప సాంబరాజు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా హక్కుల సమస్యలపై వినతి

**మహముత్తారం, జూన్ 24, ప్రభాతవార్త**

మహముత్తారం మండల ఎంఈఓ కార్యాలయంకు విద్యా హక్కుల సమస్యలపైన విద్యాధికారి వినతిని అందజేయడం కోసం వెళ్లగా కార్యాలయానికి తాళం వేసి ఉండడంతో ఫోటో దిగి నిరాశతో వెనుదిరిగి రావడం జరిగిందని ఎన్ఎస్‌యుఐ మండల నాయకులు పుట్టపాక వీరస్వామి తెలిపారు. విద్యకు పెద్ద దిక్కు అయిన కార్యాలయం మూత ఉండడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొందని వాపోయారు.

# విజయవంతంగా మహాజన్ సంపర్క్ అభియాన్

## ఇంటింటికి కరపత్రాల ప్రచారంతో బిజెపి శ్రేణులు

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు



**వరంగల్ జూన్24 ప్రభాతవార్త:**

కేంద్ర రాష్ట్ర బిజెపి ఆదేశాల మేరకు నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల పాలనలో భాగంగా నిర్వహిస్తున్న మహాజన్ సంపర్క్ అభియాన్ సంధర్భంగా వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని 32వ డివిజన్‌లో శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు పాల్గొని మాట్లాడుతూ కార్యకర్తలు బిజెపి శ్రేణులతో కలిసి 178వ బూత్‌లో కరపత్రాలు పంచుకుంటూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు, ఈ సంధర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల మోడీ పరిపాలనలో బిజెపి చేపడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా పక్కా ఇండ్లను, గృహాహాలకు కరెంట్ నల్లా నీరు, జన్ దన్ ఖాతాలు, ప్రధానమంత్రి స్వనిధి యోజన పథకం, వీధి వ్యాపార రుణాలు, ప్రధాన మంత్రి కిసాన్ యోజన, ఫసల్ భీమా, కిసాన్ క్రెడిట్ కార్డ్, నారీ నారాయణీ మహిళ సాదికారిత, ప్రదాన మంత్రి ఉజ్వల యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, స్టాండ్ ఆఫ్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, కరోన టీకా డోస్ ఇలా ప్రతి కుటుంబానికి పేదలకు అన్ని వర్గాలకు ఏదోఒక రకంగా లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతరాజు స్వరూప, స్వాతి, రేణుక, కమల, కవిత, వివేక్, భవ్య, డివిజన్ బూతు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 36వ డివిజన్‌లో మహాజన్ సంపర్క్ అభియాన్

## ఇంటింటికి బిజెపి కరపత్రాలతో ప్రచారం



**వరంగల్ జూన్24 ప్రభాతవార్త:**

భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొమ్మిది ఏళ్ల పాలన సందర్భంగా మహాజన సంపర్క్ యోజనలో భాగంగా శనివారం వరంగల్ తూర్పులోని 36వ డివిజన్‌లో వరంగల్ బిజెపి ఐటి సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వేంకటేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు పాల్గొని 149వ భూత్‌లో ఇంటింటికి బిజెపి కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ ప్రధని నరేంద్ర మోడీ పరిపాలనలో బిజెపి చేపడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో తెలంగాణలో ప్రభుత్వం డాంబికాలు కొడుతూ గొప్పలు చెప్పుకు తిరుగుతుందని అన్నారు. దేశం సుభిక్షంగా ఉండాలంటే ప్రపంచ దేశాలు గర్వించ దగ్గ గౌరవ దేశ ప్రధాని నరేంద్ర మోడీ లాంటీ నాయకులు వారి పరిపాలన ఎంతో అవసరమని అన్నారు. తెలంగాణలో ప్రతి కుటుంబానికి పేదలకు అన్ని వర్గాలకు ఏదోఒక రకంగా కేంద్రం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు లబ్ది పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్, ఉపాధ్యాక్షులు దుస్సా శ్రీధర్, కార్యదర్శి ఆకారపు శేఖర్, జోగు రాజేంద్రప్రసాద్, బంక రాజకుమార్, డివిజన్ ఐటి సోషల్ మీడియా కన్వీనర్ జోగు మధుకుమార్, కొండా మహేశ్, సిద్ద రాజు, గుండేటి రాజు, కిరణ్, చౌటపల్లి సాగర్, కొండి రాజు, గోపి డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి 2లక్షల ఎక్స్‌గ్రేసియా

## అందజేసిన ఎమ్మెల్యే ఆరూరి రమేశ్



**హసన్‌పర్తి జూన్24 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని సిద్ధాపూర్ గ్రామానికి చెందిన ముస్కుపెంటు ఇటీవలే ఉపాధిహామీ పథకం పనిలో వడదెబ్బతో మృతి చెందాడు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్‌గ్రేసియా 2లక్షల చెక్కును శనివారం బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ మృతుని బార్యకు అందజేశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భాదిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వ అన్ని విధాలుగా అదుకుంటుందని తెలిపారు. అనంతరం సిద్ధాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు ఇంటికి వెల్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కేతపాక సునీత, జడ్పిటిసి రేణుకుంట్ల సునీత, ఎంపిడివో రామకృష్ణ, వైస్ ఎంపిపి బండా రత్నాకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ జక్కు రమేశ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు బండి రజినికుమార్, మండల సర్పంచులు ఫోరం అధ్యక్షులు పుసరు శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ జనగాని ధనలక్ష్మి కిరణ్, ఉపసర్పంచ్ చీకటి రమేశ్, నాయకులు తాబేటి మహేష్, వార్డు సభ్యులు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలాలకు వెంటనే పట్టాలు ఇవ్వాలి

## సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి రాములు



**ఎల్కతుర్తి జూన్24 ప్రభాతవార్త:**

మండలంలోని సూరారం గ్రామ పంచాయితీ పరిధిలోని గుడిబండ పల్లెలో నిర్మించుకున్న గుడిసె వాసులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి రాములు డిమాండ్ చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఆరు నెలలుగా ఇండ్లు లేని నిరుపేదలు ఎండనక వాననక గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని అన్నారు. ధామెర తహాశీల్దార్ రియాజ్ గుడిసెలను పర్యవేక్షించారని ఆన్‌లైన్‌లో నమోదు కూగా చేసుకున్నారని ధరకాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పట్టాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు నిమ్మల మనోహర్, అంబాల పట్నం స్వామి, సూర మొగిళి, మర్రిపెల్లి తిరుమల, పోచయ్య విజయ తదితరులు పాల్గొన్నారు.

# జయగిరి గ్రామంలో కాంగ్రెస్ బూత్ కమిటీలు



**హసన్‌పర్తి జూన్24 ప్రభాతవార్త:**

వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహెందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగల్లపల్లి తిరుపతి రెడ్డి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పుట్ట తిరుపతిలు మండలలోని జయగిరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బూతు కమిటీలు వేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ తొమ్మిది ఏల్ల పాలనలో ధనిక రాష్ట్రం అప్పుల పాలైందని రాష్ట్ర సాధనలో సబ్బండ వర్గాల ప్రజలు ప్రాణాలకు తెగించి రాష్ట్రం సాధిస్తే కెసిఆర్ కుటుంబం మాత్రమే అధికారంతో పాటు లక్షల కోట్ల రూపాలు సంపాదించు కుందని అన్నారు. మరోసారి కెసిఆర్ పాలన వస్తే తెలంగాణలో సామన్యుడు ఇతర రాష్ట్రాలకు వలస పోవాల్సి వస్తుందిని అంతగా దోపిడకి గురి కావాల్సి వస్తుందని తెలిపారు. తెలంగాణ సుభిక్షంగా ఉండాలంటే తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని లేకుంటే జుట్టుకో లక్షన్నర అప్పులు మోయాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రామంచ ప్రబాకర్, ఉపాధ్యక్షులు నన్నెబోయిన సుబాష్, వర్కంగ్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి జనగాని సంతోష్, బిసి సెల్ అధ్యక్షులు పిట్టల రాజ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రేణుకుంట్ల ప్రవీణ్, యూత్ అధ్యక్షులు తోకల సురేష్, కిసాన్ సెల్ అధ్యక్షులు దండెబోయిన రవి, సీనియర్ నాయకులు గీకుడు గుట్ట స్వామి, రేణుకుంట్ల అశోక్, పల్లె దయాకర్, ఆలేటి కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి మానుకోట పార్లమెంట్ కమిటీని పునసమీక్షించాలి

మహబూబాబాద్, జూన్24, ప్రభాతవార్త

ఇటీవల ప్రకటించిన తెలుగుదేశంపార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ కమిటీని పునసమీక్షించి సీనియర్‌లకు తగిన ప్రాధాన్యత కల్పించాలని మానుకోట పార్లమెంట్ అధికార ప్రతినిధి ప్రేమ్‌చంద్‌వ్యాస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను కోరారు. శనివారం వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులతో కలసి టిడిపి రాష్ట్రపార్టీ అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ్‌చంద్‌వ్యాస్ మాట్లాడుతూ.. తెలుగుదేశంపార్టీ పార్లమెంట్ నియామకంపై కేవలం కొందరి నాయకులను పిలిచి వారి అభిప్రాయాలను తీసుకొని మాలాంటి సీనియర్ నాయకులను ఆహ్వానించకపోవడం బాధాకరం అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి అంకితభావంతో నిబద్ధతతో పనిచేస్తూ పార్టీలో పదవి ఆశించకుండా పార్టీ ఏ కార్యక్రమం ఇచ్చినా



ఉత్సాహంగా పాల్గొంటున్న తనలాంటి వారికి ప్రాధాన్యత లేని పదవి ఇవ్వడం అవమానకరమేనని, వాస్తవాలను పరిశీలించి కమిటీపై పునసమీక్ష చేసి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పునసమీక్ష చేసి సీనియర్‌లకు తగిన అవకాశం తప్పక ఇస్తానని హామి ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు కడారి ఐలయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు బొమ్మ వెంకటేశ్వర్, కేసముద్రం, ఇనుగుర్తి మండలాల అధ్యక్షులు యేసేబోయిన ఎల్లయ్య, భీమానాయక్, మాజీ తెలుగురైతు అధ్యక్షుడు కొత్త రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీ జీపుజాతను జయప్రదం చేయాలి

మహబూబాబాద్, జూన్24, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్ల, హెల్పర్‌ల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 16న ఆదిలాబాద్ నుండి ప్రారంభమైన జీపుజాత ఈ నెల 27న మహబూబాబాద్ చేరుకుంటుందని ఈ సందర్భంగా జరిగే సభలో అంగన్వాడీలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కోరారు. శనివారం బి.సంపూర్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజుతో కలసి మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9సంవత్సరాలు




అవుతున్నా అంగన్వాడీ సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం చేయలేదని, దేశంలో విపరీతంగా ధరలు పెరుగుతున్నా దానికి అనుగుణంగా అంగన్వాడీ జీతాలు పెంచకపోగా బడ్జెట్ నుండి ఐసిడిఎస్‌కు 40శాతం నిధులు తగ్గించిందని విమర్శించారు. అనంతరం 25మందితో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ సలహాదారుగా గుగులోతు సరోజ, జిల్లా అధ్యక్షులుగా బెస్త సంపూర్ణ, ఉపాధ్యక్షులుగా తిరుపతమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా స్నేహబిందు, సహాయ కార్యదర్శిగా స్వరూప, కోశాధికారిగా నీలాదేవితోపాటు 25మంది జిల్లాకమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో నాయకులు సుజాత, శివకుమారి, మంగమ్మ, ఉపేంద్ర, లలిత, శ్రావణి, పద్మ, అనురాధ, సరస్వతి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ నియోజకవర్గ ప్రజలే నా దేవుళ్లు: రెడ్యానాయక్

మరిపెడ, జూన్24, ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గ ప్రజలే నా దేవుళ్ళని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని చోక్లతండా, కస్నాతండా, దుబ్బతండా, నేతావత్ తండా, బక్కరుప్లతండా, దట్నతండాలతో పాటు పలు తండాల్లో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలు నామీద ఎంతో నమ్మకంతో ఓట్లు వేసినందుకు వారికి అందుబాటులో ఉండి సేవ చేసే నాయకున్ని నేనొక్కడినే అయినందున తిరికి నన్నే అధికమెజార్టీతో గెలిపిస్తారని



ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు సేవచేసే వారికే ఓట్లు వేస్తారు తప్పా వలసలు వచ్చిపోయె వారిని నమ్మరన్నారు. రాబోయే ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, మండలపార్టీ



అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణరెడ్డి, చైర్మన్ సింధూరరవి, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి శారధరవీందర్, మాజి ఎంపిపి వెంకన్న, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్, తాళ్లపల్లి రఘు, నారెడ్డి సుదర్శన్‌రెడ్డి, దిగజర్ల శ్రీనివాస్, గంట్ల మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేలం పాటలను సద్వినియోగం చేసుకోవాలి

గార్ల, జూన్24 ప్రభాతవార్త:

దేవాదాయ దర్మదాయ శాఖ ఆద్వర్యంలో మండల పరిధి మర్రిగూడెం సమీపంలోని శ్రీవేట వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణంలో సోమవారం నిర్వహించు వివిధ రకాల వేలంపాటలను ఆసక్తిగల వారు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ నిర్వహణ అధికారి నందనం కవిత శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఆలయ ఆవరణంలో కొబ్బరిచిప్పలు ప్రోగుచేసుకొను హక్కు, బొమ్మలు అమ్ముకొను హక్కు, స్వీట్లు, పేలాలు అమ్ముకొను హక్కు, కిరాణం, కూల్‌డ్రింక్స్ అమ్ముకొనే హక్కు, టెంట్ సామాగ్రి కిరాయి ఇచ్చుకొను హక్కు, కొబ్బరికాయలు అమ్ముకొను హక్కులను బహిరంగంగా వేలం పాటలు నిర్వహించబడునని పెర్కొన్నారు. ఇట్టి వేలంపాటలకు ఆసక్తిగల వారు తమకార్యాలయ నుండి పర్యవేక్షకులను పంపించి వినియోగించుకోవాలని పెర్కొన్నారు. దేవాదాయశాఖ ఉన్నతాధికారుల నిబందనలకు లోబడి సదరు వేలంపాటలు నిర్వహించబడునని పెర్కొన్నారు.

## శ్రీజగన్నాథ రథయాత్రను విజయవంతం చేయండి

గార్ల, జూన్24 ప్రభాతవార్త:

ఖమ్మం పట్టణంలో సోమవారం అంతర్జాతీయ కృష్ణచైతన్య సంస్థ ఇస్కాన్ ఆద్వర్యంలో సోమవారం ఖమ్మం పట్టణంలో తొలిసారిగా నిర్వహించే శ్రీజగన్నాథ రథయాత్రలో అదిక సంఖ్యలో భక్తులు పాల్గొని దేవుని కృపకు ప్రాప్తులు కాగలని అంతర్జాతీయ కృష్ణచైతన్య సంస్థ స్థానిక భక్తులు బేతి సత్యనారాయణ శనివారం కోరారు. సోమవారం ఖమ్మం పట్టణంలో వర్తకసంఘం (కిన్నెరసాని థియేటర్) పొట్టిశ్రీరాములు రోడ్, గుంటి మల్లేశ్వరస్వామి ఆలయం కాలుఒడ్డు, మయూరి సెంటర్, పాతబస్టాండ్, వైరారోడ్, జడ్పిసెంటర్, ఇల్లందు క్రాస్‌రోడ్, ఐటిహబ్, జిల్లాకోర్టు, నాగార్జున ఫంక్షన్ ప్లాజా మార్గల ద్వారా శ్రీజగన్నాథ రథయాత్ర మద్యాహ్నం 12.30గం.ల నుండి సాయంత్రం 6గం.ల వరకు నిర్వహించబడుని పెర్కొన్నారు. ఈ యాత్రలో ఇస్కాన్ సంస్థ(నెల్లూరు) అద్యక్షులు హెచ్‌హెచ్ సుఖదేస్వామి మహరాజ్, జిబిసి చైర్మన్ ఇస్కాన్ (తిరుపతి) అద్యక్షులు హెచ్‌జి రేవతి రమణదాస్ ముఖ్యఅతిధులుగా పాల్గొంటారని, అధికసంఖ్యలో భక్తులు పాల్గొని దేవుని కృపకు ప్రాప్తులు కాగలరని కోరారు.




## సీజనల్ వ్యాధుల అప్రమత్తతపై వైద్యసిబ్బందికి పలు సూచనలు చేసిన వైద్యులు

ఎర్రుపాలెం ప్రభాతవార్త:

బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శనివారం వైద్యులు డాక్టర్ వీరబాబు, పల్లె దవాఖాన వైద్యురాలు సమీర ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి సమావేశం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, టైఫాయిడ్, అతిసార వంటి వ్యాధులు సోకె అవకాశం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, డ్రైనేజీలు, ఇంటి ఆవరణలో ఉండే నీటితొట్టిలు, రొళ్లు, ప్లాస్టిక్ వ్యర్థాలతో నీరు నిల్వలేకుండా చూసుకోవాలని, వారానికి రెండుసార్లు డ్రైడేగా పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, ఎవరైనా అనారోగ్యానికి గురైతే వారిని బనిగండ్లపాడు ఆసుపత్రికి పంపించాలని, అదేవిధంగా అసంక్రమణ వ్యాధులైన బీపీ, షుగరు వ్యాధులు ఉన్న వారిని గుర్తించి వారికి ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే మాత్రలను పంపిణీ చేయాలని, గర్భిణీలను ప్రాథమిక దశలో గుర్తించి వారిని నమోదు చేసుకొని వారికి పరీక్షలు నిర్వహించి వారిలో రక్తహీనత ఉన్నవారిని గుర్తించి వారికి ఐరన్ అండ్ ఫోలిక్ మాత్రుల పంపిణీ చేయాలని, ప్రసవానికి బనిగండ్లపాడు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేలా కృషి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ కాంతమ్మ, పీహెచ్ఎన్ రాణి, సూపర్వైజర్లు పద్మావతి, లతాశ్రీ, జె.వెంకటేశ్వరరావు, కె.వెంకటేశ్వరావు, ఎంఎల్‌హెచ్‌పీ కుమారి, శకుంతల, హెల్త్ అసిస్టెంట్‌లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## రేపు శ్రీవేంకటేశ్వర వారి దేవస్థానంలో హుండీ లెక్కింపు

ఎర్రుపాలెం, ప్రభాతవార్త :

ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రీస్వామి వారికి భక్తులు సమర్పించిన కానుకలు, మొక్కుబడుల హుండీలను ఈ నెల 26న అనగా సోమవారం ఉదయం 9 గంటలకు తెరిచి హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని దేవస్థాన కార్యనిర్వహణాధికారి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ఆసక్తి గల వారు దేవస్థాన నియమ నిబంధనలకు లోబడి హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా సూచించారు.

## ప్రవేటు విద్యాసంస్థల ఆగడాలను అరికట్టాలి

గార్ల, జూన్24 ప్రభాతవార్త:

విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కి విద్యను వ్యాపారం చేస్తున్న ప్రవేటు విద్యాసంస్థలపై కఠినచర్యలు చేపట్టి ఆగడాలను అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అద్యక్షులు మాగం లోకేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో అధికఫీజులు వసూలు చేస్తు, నిబందనలకు విరుద్దంగా పాఠ్యపుస్తకాలు అధికధరలకు విక్రయిస్తు విద్యార్థుల తల్లిదండ్రులపై మరింతభారం మోపుతున్నారని ఆయన ఆరోపించారు. స్థానికంగా ఓ ప్రవేటు పాఠశాల అధికఫీజులు వసూలు చేస్తు మాయాజమాన్యంచే నడుపుతున్న బుక్‌స్టాల్‌లోనే పుస్తకాలు కొనుగోలు చేయాలని విద్యార్థులకు, తల్లిదండ్రులకు నిబంధనలు జారిచేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. జిల్లా విద్యాశాఖ ప్రత్యేక కమిటి ఏర్పాటు చేసి ప్రవేటు విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయకార్యదర్శి వేక వెంకటేష్, ముంగి శరత్, దొడ్ల రాంబాబు, ఇరుగు అనిల్, తదితరులున్నారు.

## నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఉద్యమించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూన్24, ప్రభాతవార్త

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారంపై యువత ఉద్యమించాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సామ పాపయ్య కోరారు. శనివారం పివైఎల్ రెండవ మహాసభలు ప్రగతినగర్‌లో అల్లి ఏకాంబ్రం అధ్యక్షతన జరుగగా సామ పాపన్న పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రంలో సిఎం కేసీఆర్ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి తొమ్మిది సంవత్సరాల పాలన కాలంలో లక్ష ఉద్యోగాలను కూడా భర్తీచేయలేదన్నారు. అనేక హామీలు ఇచ్చి అవి నెరవేర్చకుండా యువతను మోసం చేశారన్నారు. యువతరం చేసే ఉద్యమానికి మావంతు కృషి ఉంటుందని తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జంపాల జగన్, నాగరాజు, కార్యదర్శి గువ్వ శ్రీను, కోశాధికారి జంపాల ఉపేందర్, వీరితోపాటు ఆరుగురు సభ్యులను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు.




# హెడ్డాఫీస్‌లో స్వచ్ఛత పక్షోత్సవాలు

కొత్తగూడెం, జూన్ 24 - (ప్రభాతవార్త): సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు స్వచ్ఛత పక్షోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సింగరేణి హెడ్డాఫీస్‌లో శనివారం ఎన్విరాన్‌మెంట్, ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌ల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. జీఎం (పీపీ) కొండయ్య, జీఎం (ఎన్విరాన్‌మెంట్) జీవీఎల్ గణపతిలు మాట్లాడుతూ... బాల్యంలో చదువుకున్న విధంగా మనమందరం కలిసికట్టుగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అంతేకాకుండా మన ఇంటి పరిసరాల్లో పనిచేసే కార్యాలయాల్లో విధిగా పరిశుభ్రతను పాటిస్తూ భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మనం, మన తర్వాతి తరాల వారి మనుగడ ఆరోగ్యవంతంగా ఉండేలా జీవించాలని చెప్పారు. నమామి గంగే కార్యక్రమం ద్వారా దాదాపు 30 వేల కోట్ల ఖర్చుతో గంగానదిలో కాలుష్య నియంత్రణ, పునరుద్ధరణ చర్యలు చేపట్టడం వల్ల మునుపటి కన్నా ఇప్పుడు పరిస్థితి మెరుగైందని, ప్లాస్టిక్ వాడకం నిషేధం పూర్తిగా సాధిస్తే ప్రకృతికి ఎంతో మేలు చేసిన వాళ్లం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంలు సాయిబాబా, పంకజ్, రఘుకుమార్, ఫైజల్ రెహమాన్, శ్రీకాంత్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.




## పాల్వంచలో సినిమా షూటింగ్

పాల్వంచ, జూన్ 24 - (ప్రభాతవార్త):



సీనియర్ యాక్ట్రెస్ జ్యోతి హీరోయిన్‌గా ఎస్‌కేసీ ఆర్ట్స్ ప్రొడక్షన్ నంబర్ 5 నూతన చిత్రాన్ని పూజా కార్యక్రమాలతో పాత పాల్వంచ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా ప్రారంభించారు. పూజా కార్యక్రమాల అనంతరం ముహూరతపు సన్నివేశాన్ని కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్‌ఎస్‌వీ అధ్యక్షుడు బత్తుల మధుచంద్ స్విచ్చాన్ చేసి



షూటింగ్‌ను ప్రారంభించారు. చిత్రం ఘన విజయాన్ని సాధించి నిర్మాత అధిక వసూళ్లు సాధించాలని, సినిమా యూనిట్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో డైరెక్టర్ జయదీప్, డీవోపీ చైతు, కిలారి సుజాత, కళావతి, ఖాజా మొయినుద్దీన్, కంచర్ల రామారావు, పద్మావతి, మల్లేశ్వరి, కమలా, సావిత్రమ్మ, సోనీ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

**-ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు**

భద్రాచలంఅర్బన్, (ప్రభాతవార్త): భద్రాచలంలోని పొంగులేటి శ్రీనన్న, తెల్లం వెంకట్రావు క్యాంపు కార్యాలయంలో శనివారం మండల బాధ్యులు రత్నం రమాకాంత్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. పొంగులేటి, తెల్లం క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. అతికొద్ది రోజుల్లో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వారితో పాటుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన శ్రీనివాస్ రెడ్డి ప్రకటించిన అభ్యర్థులు ఖమ్మం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొనున్న సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని, బహిరంగ సభకు భద్రాచలం మండలం నుంచి భారీగా జనం సమీకరణ చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరూ నేటి నుంచే మీ వార్డుల్లో యుద్ధ ప్రాతిపదికన సమావేశాలు నిర్వహించుకుని భారీగా ప్రజలను తరలించి సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.




## పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో దుర్మార్గపు పాలన అంతమవ్వడం ఖాయం

**-టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్**

భద్రాచలంక్రైం, (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్రంలో ప్రజల పడుతున్న కష్టాలను తెలుసుకునేందుకు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 100 రోజులకు చేరుకున్న సందర్భంగా భట్టి పాదయాత్రకు సంఘీభావంగా టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, నల్లపు దుర్గాప్రసాద్ యాత్రలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడేందుకే పీపుల్స్ మార్చ్ పాదయాత్రను సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేస్తున్నారని, 50 డిగ్రీల ఎండను సైతం, ఆరోగ్యాన్ని ఎన్నో ఒడిదుడుకులను లెక్క చేయకుండా భట్టి యాత్రను కొనసాగించే విధానం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ధైర్యాన్ని నింపుతుందని, ఇటీవల ఎండ తీవ్రత వల్ల అనారోగ్యానికి గురైన భట్టి విక్రమార్కని డాక్టర్లు పరీక్షించి యాత్ర కొనసాగింపు మంచిది కాదని డాక్టర్లు చెప్పిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే తన ధ్యేయంగా పెట్టుకుని, అకుంఠిత దీక్షతో భట్టి ముందుకు సాగుతూ పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 100వ చేరకుని 1150 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా అని ఆయన అన్నారు.

## జేవీఆర్, కిస్టారం ఓసీలను సందర్శించిన జీఎం

కొత్తగూడెం, జూన్ 24 - (ప్రభాతవార్త):



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి జేవీఆర్‌ఓసీ, కిస్టారం ఓసీలను ఏరియా జీఎం శాలెంరాజు సందర్శించారు. సత్తుపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతను, ఓవర్ బర్డెన్, రక్షణను గురించి ఇరువురు ప్రాజెక్టు ఆఫీసర్లతో కలిసి సమీక్షించారు. బొగ్గు ఉత్పత్తి, రవాణాకు అంతరాయం జరగకుండా ఎవరి బాధ్యతలు వారు నిర్వహిస్తూ నిర్దేశించిన టార్గెట్‌ను చేరుకునే లక్ష్యంతో పని చేయాలని సూచించారు. జేవీఆర్‌ఓసీ, కిస్టారం ఓసీలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని, ఉత్పత్తి అయినటువంటి బొగ్గును రవాణా చేయడంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీవోలు వెంకటాచారీ, నర్సింహారావు, రమణారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేటు స్కూల్స్‌యాజమాన్యం

**- పాఠశాలల గుర్తింపు రద్దుచేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్**

జనగామ టౌన్, జూన్ 24 (ప్రభాతవార్త): విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా వాటి గుర్తింపును రద్దుచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం జిల్లా అధ్యక్షుడు సందీప్ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం మాట్లాడుతూ విద్యాహక్కుచట్టం పకడ్బందీగా అమలుపరచడం లేదని, జీవో నంబర్ 01ప్రకారం అధిక ఫీజులు వసూలు చేయవద్దని, పాఠశాలల్లో ఎలాంటి పుస్తకాలు, యూనిఫామ్స్ అమ్మకూడదన్నారు. జీవో నంబర్ 91సెక్షన్ 8(1) ప్రకారం ఐఐటీ ఒలంపియాడ్ టెక్నో అని పేర్లతో ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు డీఎఫ్ఆర్‌సి కమిటీ లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. జిల్లా విద్యాశాఖాధికారి, కలెక్టర్ చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని విమర్శించారు. విద్యార్థులను మోసం చేస్తే పేద విద్యార్థుల తల్లిదండ్రులను పీడిస్తున్న ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దయ్యేవరకు పోరాడుతామని హెచ్చరించారు. ఒకవైపు విద్యాహక్కు చట్టం పటిష్టంగా అమలు చేయాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేస్తే పాఠశాలల్లో నోట్‌బుక్స్, ఏరకమైన పాఠ్యపుస్తకాలు అమ్మకూడదని చెబుతున్నా వాటిని పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను, జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాలను బేఖాతర్ చేస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం నోరుమెదపక పోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. జిల్లాలో ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకునేందుకు పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా విద్యను వ్యాపారం చేస్తూ పేద విద్యార్థుల దగ్గర నుంచి అత్యధికంగా ఫీజులు వసూలు చేస్తూ లక్షల కోట్ల వ్యాపారం చేస్తున్నారని, ప్రైవేటు విద్యాసంస్థలపై పర్యవేక్షణ చేయకుండా కనీసం పట్టించుకోని విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పట్టనంలో ఉన్న పలు పాఠశాలల ముందు పుస్తకాలు, యూనిఫాం అమ్మకూడదని ధర్నా చేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్‌కు మెమోరాండం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్, వికాస్, విజయ్, మహేందర్, అజయ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

రఘునాథపల్లి, జూన్ 24 (ప్రభాతవార్త): ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు శాగ కైలాసం అన్నారు. శనివారం మండలంలోని జాఫర్‌గూడెం గ్రామంలో ప్రైవేటు పాఠశాల వాహనాన్ని ఆపుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పనితీరు, నాణ్యమైన విద్యబోధనపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సన్నబియ్యంతో మధ్యాహ్నభోజనం, ఉదయం రాగిజావా, ఉచిత పుసతకాలు, రెండుజతల దుస్తులు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు రాజు, ఉపసర్పంచ్ స్వప్న, గ్రామ సెక్రెటరీ మధు, కారోబార్ భిక్షపతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యువత మానసిక, శారీరక దృఢత్వంతో ముందుకు సాగాలి

**- బీవీఎఫ్‌లో యువత భాగస్వాములు కావాలి**

**- బీవీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఈసంపల్లి రాకేష్**

*కొత్తగూడెం, జూన్ 24 - ప్రభాతవార్త:* భవిష్యత్తులో యువత ఏ అంశంపైన పోరాటాలు చేయాలన్నా ముందుగా వారు మానసిక, శారీరకంగా ధృడంగా ఉండాలని బీవీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఈసంపల్లి రాకేష్ సూచించారు. బీఎస్పీ ఆధ్వర్యంలో రెండు రోజులు కొత్తగూడెం అసెంబ్లీ బీవీఎఫ్ శిక్షణ తరగతులు స్థానిక ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లోని నిర్వహించారు. బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ చేతుల మీదుగా యువతకు బహుజన్ వలంటీర్ ఫోర్స్ (బీవీఎఫ్) టీ-షర్ట్స్ అందజేశారు. అనంతరం బీవీఎఫ్ శిక్షణ తరగతుల్లో యువకులు పాల్గొని వ్యాయామం చేశారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ... ఏడేళ్ల పదవీ కాలం ఉన్నా బీఎస్పీ రాష్ట్ర చీఫ్



డాక్టర్ ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్ అత్యున్నత పదవికి రాజీనామా చేసి రాజకీయాల్లో సమూల మార్పు కోసం నడుం బిగించారని అన్నారు. ఆర్ఎస్పీ నేతృత్వంలో రాష్ట్రంలో పార్టీ బలోపేతం కావాలంటే యువత భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించే వారిని తెలిపారు. ఆ క్రమంలో భాగంగానే బహుజన్ వలంటరీ ఫోర్స్ (బీవీఎఫ్)ను ఏర్పాటు చేశారని అన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలంటే విద్య, సమాజంలో జరిగే సంఘటనపై అవగాహన ఉంటే సరిపోలేదని అన్నారు. దేశ సేవ చేయడం కోసం ఆర్మీలో చేరాలన్న చట్టాన్ని కాపాడటం కోసం పోలీస్ శాఖలో చేరాలన్నా బీవీఎఫ్‌లో శిక్షణ తీసుకోవాలని అన్నారు. కొందరు యువత ధూమపానం, మద్యపానం, డ్రగ్స్ లాంటి దుర్వసనాలకు అలవాటు పడి తమ అమూల్యమైన ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అలవాట్ల వల్ల విచక్షణను కోల్పోయి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి దూరంగా ఉండాలంటే బహుజన్ సమాజ్ పార్టీ ఎంతో విశాల దృక్పదంతో స్థాపించిన బీవీఎఫ్‌లో యువత చేరి తమ భవిష్యత్తును ఉన్నతంగా మలుచుకోవాలని సూచించారు. జర్పుల కల్యాణ్, గుగులోత్ రాహుల్, ఎర్రంశెట్టి ఉపేందర్, ధనుంజయ్, పూర్ణ, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## పాలకోయ్యతండాలో ఘనరంగా బుడియాబాపు జాతర పూజ మహోత్సవాలు

**- పూజల్లో పాల్గొన్న డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల**

*పాల్వంచ, జూన్ 24 - ప్రభాతవార్త:*



పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పాలకొయ్యతండాలోని శ్రీ వెంకటేశాయ బుడియాబాపు, శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం 13వ వార్షికోత్సవ పూజా జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం చైర్మన్ నునావత్ చిన్న శంకర్ సాధు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో భాగంగా మహాభోగ్ బండారో కార్యక్రమం జరిపారు. ఈ పూజల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో నూనావత్ శివ, పూల్సింగ్, బానోత్ బిక్షపతి, నూనావత్ భగవాన్ నాయక్, సురేష్, తేజావత్ రాములు, బాలు, మంక్తు సేవాలాల్, మాలోత్ కోటి నాయక్, భూక్యా రవి, రాంబాబు, వీరన్న, నవభారత్ ఆనంద్‌లు పాల్గొన్నారు.

## కొత్తగూడెం మున్సిపాలిటీకి రాష్టస్థాయి అవార్డు

**- చైర్‌పర్సన్‌ను సన్మానించిన ప్రశాంత్‌నగర్ వాసులు**

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 24 - ప్రభాతవార్త:* శానిటేషన్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రంగాల్లో కొత్తగూడెం మున్సిపాలిటీకి తెలంగాణ రాష్ట్రస్థాయి అవార్డును సాధించి, రాష్ట్ర మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస్ గౌడ్‌ల చేతుల మీదుగా అవార్డును స్వీకరించిన సందర్భంగా చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మిని ప్రశాంత్‌నగర్ ఎంపీటీసీ భూక్యా రుక్మిణి, బీఆర్ఎస్‌నాయకులు అభినందించారు. శాలువ కప్పి సత్కరించారు. కాపు కృష్ణ, నాగేశ్వరరావు, భూక్యా భీముడు, నాగేష్, చంద్రమౌళి, రాజేష్, కృష్ణప్రసాద్, సూరిబాబు పాల్గొన్నారు.



## సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు

*చంద్రుగొండ, జూన్ 24 - ప్రభాతవార్త:*



పైలెట్ ప్రాజెక్టుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వం నేషనల్ సికిల్ సెల్ డిసీస్ కంట్రోల్ ప్రోగ్రామ్‌లో భాగంగా చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూడు టీములుగా ఏర్పాటు చేయడం జరిగింది. రక్తహీనత గల వారిని గుర్తించడానికి ఈ కార్యక్రమం చేపట్టింది. చంద్రుగొండ మండలంలో ఈ నెల 27 నుంచి పాఠశాలలు, హాస్టల్‌లోని విద్యార్థులకు 10 రోజుల నుంచి రోజుకు 85 మంది చొప్పున పరీక్షలు చేయడం జరిగింది. సికిల్ సెల్ ప్రాజెక్టులో భాగంగా 0 నుంచి 40 సంవత్సరాల వయస్సు వారందరికీ పరీక్షలు నిర్వహించుతాము. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నవోదయ ప్రవేశ పరీక్షలో సత్తాచాటిన వారిని అభినందించిన తహసీల్దార్

*జూలూరుపాడు, జూన్ 24 - ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని సాయి ఎక్స్‌లెంట్ స్కూల్ విద్యార్థులు 6వ తరగతి నవోదయ ప్రవేశ పరీక్షలో విజయకేతనం ఎగురవేశారు. నవోదయ పాఠశాలలో ఎంపికైన సాయి ఎక్స్‌లెంట్ విద్యార్థులు సంతోష్, నందురి దేవ్వేష్ అద్వైత్‌లను తహసీల్దార్ శారదాదేవి అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ ఆరెబోయిన కృష్ణప్రసాద్ కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు పుల్లారావు, అశోక్ కుమార్, శివకుమారి, అనూష, నబీన, అనీత, జమున, విజయ, సత్యవతి, సాహితి, దుర్గా భవాని, సౌజన్య, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మణుగూరు పీహెచ్‌సీ హెల్త్ క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 24:* మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం నిక్షయ దివాస్ సందర్భంగా బాపనకుంట గ్రామంలో ఆక్టివ్ కేస్ ఫైండింగ్ (ఏసీఎఫ్) క్యాంపు నిర్వహించారు. డాక్టర్ శివకుమార్ క్యాంపులో వైద్య పరీక్షలు నిర్వహించి టీబీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఆలిండియా ర్యాంకర్‌ను అభినందించిన జిల్లా జడ్జి

*కొత్తగూడెం లీగల్, జూన్ 24 - ప్రభాతవార్త:*



ఆలిండియా ర్యాంకర్ బోడా పవన్‌కుమార్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శుభాకాంక్షలు తెలిపారు. జేఈఈలో ఆలిండియా ర్యాంకు 1111 సాధించిన సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పవన్‌కుమార్‌తో పాటు ఆయన తండ్రి వీరును కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ అనితా వాణి, రామిశెట్టి రమేష్, బార్ లైబ్రరీ సెక్రటరీ యాసా యుగేందర్ నాయుడు పాల్గొన్నారు.

## దూరవిద్యా విధానం ద్వారా పీజీ చేసిన వారికి వెల్ఫేన్ ఆఫీసర్ నియామకాల్లో అనుమతించాలి

**- జీఎంను కలిసిన టీబీజీకేఎస్ నాయకులు**


*కొత్తగూడెం, జూన్ 24 - ప్రభాతవార్త:*



దూర విద్యా విధానం ద్వారా పీజీ చేసిన అంతర్గత ఉద్యోగులను ఎక్స్‌టర్నల్ వెల్ఫేర్ ఆఫీసర్ నియామకాల్లో అనుమతించాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కోరారు. ఈ మేరకు జీఎం శాలెంరాజును కలిసి వినతి పత్రాన్ని అందించారు. సంక్షేమ అధికారి ఎక్స్‌టర్నల్ నియామకాల్లో విద్యార్హతగా రెగ్యులర్ పీజీ అడుగుతున్నారని, కానీ సింగరేణిలో పనిచేసే ఉద్యోగులందరూ దూర విద్యా విధానం ద్వారా పీజీ చేసిన వారికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుద్దాల నరసింగం, మల్లికార్జున్‌రావు, శ్రీనివాస్, ఉమర్ ఫారూక్, అశోక్ కుమార్, గణపతి, రవితేజ, అనీల్ కుమార్, శ్రీనివాస్, విద్యాసాగర్, విల్సన్, భరత్ చందు, నరసింహా, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## వీధికుక్కల దాడిలో బాలుడికి తీవ్రగాయాలు

*లక్ష్మీదేవిపల్లి, జూన్ 24 - ప్రభాతవార్త:*



మూడేళ్ల బాలుడు ముత్యాల సాయి శనివారం స్కూల్‌కి వెళ్తుండగా వీధి కుక్కలు దాడి చేశాయి. కుక్కల దాడిలో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. బాలుడి అరుపులు విని బాలుడి తండ్రి రాంబాబు, అక్కడున్న వారు కుక్కలను తరిమేయడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. అయితే బాలుడి మోచేతికి, కాలికి తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. ఈ ఘటన లక్ష్మీదేవిపల్లి మండలంలోని శ్రీనగర్ పంచాయతీ ఇందిరానగర్ కాలనీలో చోటు చేసుకుంది.




## గౌరవరం బస్సును పునఃప్రారంభించాలి

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు కనుబుద్ధి దేవా**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభమైన దృష్ట్యా భద్రాచలం ఆర్టీసీ డిపో నుండి దుమ్ముగూడెం మండలంలోని గౌరవరం, పైడిగూడెం బస్సును వెంటనే పునఃప్రారంభించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు కనుబుద్ధి దేవా భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్‌కు శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలు తెరిచి 12 రోజులు కావస్తున్నా గౌరవరం బస్సును పునఃప్రారంభించలేదని, దీనితో పాఠశాలలకు, కళాశాలలకు వెళ్ళే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని గౌరవరం బస్సును పునఃప్రారంభించాలని ఆయన ఆర్టీసీ డిపో మేనేజర్‌కు విజ్ఞప్తి చేశారు.

## బండారుగూడెంలో బ్యాగ్ లెస్ డే

**-ఆటపాటలతో అలరించిన విద్యార్థులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నాల్గవ శనివారం బ్యాగ్‌లెస్‌డేను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడంతో దుమ్ముగూడెం మండలంలోని బండారు ప్రభుత్వ ప్రాథమిక ఉన్న పాఠశాలో శనివారం బ్యాగ్‌లెస్‌డే నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం బెక్కంటి శ్రీనివాసరావు, పలువురు ఉపాధ్యాయులు, బాలిక స్క్రిప్ట్, వారికి ఇష్టమైన కార్యక్రమాలపై నృత్యాలను ఆటపాటలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో మాట్లాడుతూ .. పెద్దలను ఎలా గౌవరించాలని, నైతికవిలువలు ఎలా పెంపొందించుకోవాలి, వాటి వల్ల ఉపయోగాలు ఏ విధంగా ఉంటాయి అనే విషయాలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు టీ.వంశీమోహన్, ఎం.సరోజిని, జీ.రవి ఆయా తిరుపతమ్మ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామానికి చెందిన బుటారి నాగమణి అనే గృహిణికి రూ.24వేల జీఎంఆర్‌ఎఫ్ చెక్కును బీఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కణితి రాముడు చేతుమీదుగా అందించారు. శనివారం లక్ష్మీనగరంలో గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో చెక్కులు పంపిణీ చేసి కణితి రాముడు మాట్లాడుతూ .. పినపాక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సిఫార్సుతో సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల మంజూరు అయ్యిందని, ముఖ్యమంత్రి సహాయ ఎనిధి ద్వారా పేదలకు వైద్య సేవల నిమిత్తం ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఆయన అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు బం.డీ.జానిపాషా, ఎంపీటీసీ తెల్లం భీమరాజు, కెల్లా శేఖర్, జిలకర్ర గంగరావు, కోయం నర్సింహారావు, దామెర్ల శ్రీనివాస్, పొడియం సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెంలో ఇంటింటికి బిజేపీ

**-కేంద్ర ప్రభుత్వం పథకాలను**

**పథకాలను ప్రజలకు వివరించిన**

**నాయకులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ దుమ్ముగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో మహాజన్ సంపర్క్‌లో భాగంగా ఇంటింటికి బిజేపీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. బిజేపీ రాష్ట్ర నాయకురాలు కుంజా సత్యవతి, మండల అధ్యక్షుడు తెల్లం శేఖర్, పలువురు బిజేపీ నాయకులు దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల గ్రామంలో ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ 9 సంవత్సరాలు పరిపాలన పూర్తి అయిన సందర్భంగా మహాజన్ సంపర్క్‌కార్యక్రమాన్ని గడప గడపకు తిరుగుతూ



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు వారు తెలిపారు. అంత్యోదయ పథకం ద్వారా చిట్టచివర ఉన్న ప్రతి వ్యక్తికి ప్రభుత్వ పథకాలు అందాలని, కేంద్రప్రభుత్వం పనిచేస్తుందని, గరీబ్ కళ్యాణ్ అన్నపథకం ద్వారా 80 కోట్ల మంది ప్రజలకు కేంద్ర ప్రభుత్వం రేషన్ అందిస్తుందని, ప్రధానమంత్రి అవాజ్ యోజన పథకం ద్వారా మూడు కోట్ల మందికి ఇళ్ళు కట్టించిందని, దేశంలో 12 కోట్ల మంది రైతులకు సంవత్సరానికి రూ.6వేల చొప్పున ఆర్థిక సహాయం అందివ్వడం జరిగిందని, గ్రామపంచాయతీలకు 90 శాతం కేంద్ర ప్రభుత్వ నిధులు అందిస్తుందని ప్రజలకు తెలిపారు. ఉజ్వల గ్యాస్ కలెక్షన్‌లు, ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ.5లక్షల వరకు ఉచిత వైద్యం కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షులు అపకా శ్రీనివాస్, శక్తి కేంద్ర ఇంచార్జ్ కాగితాల త్రినాధరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై బిజేపీ నాయకుల విస్తృత ప్రచారం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



మహాజన్ సంపర్క్‌లో భాగంగా భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర పదవికాలం మోడీ తొమ్మిదేండ్లు పూర్తయిన సందర్భంగా ఇంటింటికి బిజేపీ కార్యక్రమాన్ని స్థానిక తాతగుడి సెంటర్, పాత మార్కెట్ సెంటర్, ఐటిడీఏ రోడ్డు, 152,153,154,156 పోలింగ్ బూత్‌లలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ స్టిక్కర్లను అంటిస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలన నచ్చిన వారు 9090902024 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం రాజుబెహరా, జిల్లా కార్యదర్శి నిడదవోలునాగబాబు, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బోడ సత్యనారాయణ, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ముక్కెర కోటేశ్వరి, మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, త్రిబుల్ ఎక్స్ చక్రవర్తి, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ములిశెట్టి నిఖిల్, మండల ఉపాధ్యక్షులు సూరత్ సుదర్శన్, కొంజర్ల ముక్తేశ్వరరావు, గడ్డం శ్రీహరి, ముత్యాల శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గొర్రుముచ్చు జయరాజు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు దేవరపల్లి వెంకటేశ్వర్లు, యువ మోర్చా మండల అధ్యక్షులు అన్నం హరీష్, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఓ.సాయి, ఏబీవీపీ నగర్ కార్యదర్శి అన్నం సాయిలక్ష్మణ్, మండల కార్యదర్శి కాసాని శ్రీనివాస్, దురుసోజు పాండురంగాచారి, మండల సోషల్ మీడియా కన్వీనర్ రాంబాబు, మహిళా మోర్చా నాయకురాలు సమీరా, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల్లో చోరీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో ఓ మద్యం దుకాణంలో చోరీ జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి ... శనివారం వైన్ షాపు తెరిచే సమయంలో తలుపులు పగలగొట్టి ఉండడం గమనించిన షాపు సిబ్బంది, సంబంధిత యజమానులకు, పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని షాపును పరిశీలించారు. రూ.3.40లక్షల విలువైన మద్యం బాటిళ్ళుు ఎత్తుకుపోయినట్లు యజమానులు తెలిపారు. షాపులో సీసీ టీవీ ఫుటేజ్‌లు తొలగించి చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మంచినీటి సమస్య పరిష్కారంకై రోడ్డు ఎక్కిన ప్రజలు

**-న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ధర్నా**

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలంలో కల్వేరు గ్రామపంచాయతీ లింగాల కాలనీలో గత కొన్ని రోజులుగా త్రాగడానికి నీరురాకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఆ పార్టీ చర్ల - దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ మాట్లాడుతూ .. కలివేరు గ్రామపంచాయతీలో చర్ల మండలంలో ఎన్నో రోజులుగా మంచినీరు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారులు దృష్టికి తీసుకుపోయినప్పటికి ఫలితం లేకపోయిందని, ఈ ఎండాకాలం మండే ఎండలకు అనేకమంది మరణించారని, అలాంటిది తాగునీరు లేక ఆమడ దూరం వెళ్ళి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఇక్కడ ప్రజలకు ఏర్పడిందని అన్నారు. దీనితో ఆవేదనకు గురైన ప్రజలు ఆశ్రయించగా రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించి మంచినీటి సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు రావాలని కోరితే మిషన్ భగీరథ ఏఈ, ఎంపీడీవో, ఎంపీపీ, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌లు వచ్చి నాలుగైదు రోజులలో ఈ మంచి నీటి సమస్యను పరిష్కరిస్తామని తక్షణమే ఈ ధర్నాను విరమించుకోవాలని కోరడంతో ఈ సమస్యను పరిష్కరించకపోతే దశల వారి ఆందోళనలు చేస్తామని అన్నారు. కావున ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ తరుపున కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బొర్ర సమ్మక్క, కల్లూరి భవాని, సప్కా నాగేష్, అలవాల విజయలక్ష్మి, పొడియం రామలక్ష్మీ, కుర్సం సమ్మక్క, అలవాల సత్తమ్మ, అలవాల రవణ, కల్లూరి జయమ్మ, సప్కా నాగలక్ష్మీ, బొల్లె భవాని, అలవాల భద్రమ్మ, ముక్కెర నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సాగిస్తున్న పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా నాయకులు భూక్య వెంకట్ నాయక్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ పరిధిలోని టీ స్టాల్, కిరాణా షాప్‌ల వద్ద శనివారం ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 9 ఏళ్ల పాలనలో సాధించిన విజయాలను అభివృద్ధి కార్యక్రమాలను కరపత్రాలను పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. సందర్భంగా వెంకట్ నాయక్ మాట్లాడుతూ.. 9 ఏళ్ల ప్రధాని మోడీ ప్రభుత్వ పాలనలో భారత దేశ ప్రతిష్టతకు ప్రపంచ దేశాలకు చాటి చెప్పామన్నారు. రాబోయే ఎన్నికలలో కేంద్రంలో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ముదిరాజులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

-తెలంగాణ ముదిరాజ్ మహాసభ

ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు

-ఖమ్మంలో ఎమ్మెల్సీ దిష్టిబొమ్మ దగ్ధం



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ముదిరాజులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా యావత్ ముదిరాజులకు క్షమాపణ చెప్పాలని, ముదిరాజుల మనోభావాలకు బంగం కలిగించిన కౌశిక్ రెడ్డిని ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలని లేదంటే ఆందోళన చేపడతామని తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు, గౌరవ అధ్యక్షులు శీలం పాపారావులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్ విగ్రహం ఎదుట తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కౌశిక్‌రెడ్డి శవయాత్ర నిర్వహించారు. అనంతరం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధిని అని మరిచిపోయి కండ్ల కావరంతో వల్లు మదమెక్కిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ ముదిరాజుల కులానికి చెందిన ఓ చానల్ రిపోర్టర్‌ను కిడ్నాప్ చేసి గదిలో బంధించి చిత్రహింసలు పెట్టి కొట్టడమే కాకుండా నోటికొచ్చిన విధంగా అసభ్య పదజాలంతో దూషించడాన్ని తీవ్రంగా ఖండించారు. ముదిరాజులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే భర్తరఫ్ చేయాలని లేదంటే వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి ప్రతానపు వెంకటేశ్వర్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ కొప్పెర జానకిరాములు, ఉపాధ్యక్షులు కొప్పెర వెంకనర్సయ్య, ప్రతానపు రామనాథం, దంతాల కేశవులు, పడిశబోయిన రమేష్, కార్యదర్శులు కాళంగి మోహన్‌రావు, తిప్పట్ల నర్సింగరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి గొడుగు నాగేశ్వరరావు, కోశాధికారి గాదె రాంబాబు, యూత్ జిల్లా అధ్యక్షులు పొన్నెబోయిన సాయి, యూత్ జిల్లా నాయకులు వెంగంపల్లి సురేష్, కుడితి సురేష్, దంతాల నర్సింహారావు, బాషబోయిన ఉపేందర్, పందుల ఉపేందర్, శీలం నాగేశ్వరరావు, పిట్టల రాంబాబు, కొప్పెర సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.




## డీఎస్పీగా పదోన్నతి పొందిన సాంబరాజుకు ఘన సన్మానం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌లో పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో సిఐగా విధులు నిర్వహిస్తున్న ఉల్లి రావు సాంబరాజుకు సీఐ స్థాయి నుండి డిఎస్పిగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ముదుసు జాకోబ్ ప్రతాప్, మాల మహానాడు సీనియర్ నాయకులు కామల్ల కనకరాజు ఆధ్వర్యంలో శనివారం పదోన్నతి పొందిన సాంబరాజుకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాంబరాజుకు స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. ఉల్లోజి రమేష్, కొట్టె నాగేందర్, జెట్టి నవీన్, వీరుడు రాంబాబు, గొర్రెముచ్చు రాజు, చింతల రవి, ఉల్లోజి వెంకటరమణ, హరీష్ కుమార్, తుమ్మల రవి, రమేష్ పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ పరిరక్షణకు రాష్ట్ర జాత

-26న చర్ల రానున్న

సీఐటియు రాష్ట్ర నాయకులు

చర్ల ప్రభాతవార్త:



ఐసిడిఎస్ పరిరక్షణ కోసం నూతన విద్యా విధానం రద్దు కోసం అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు మినీ టీచర్లకు గ్రాట్యుటీ చట్టం ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు అనుబంధ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన జీపు జాత జూన్ 26వ తేదీన చర్ల మండలానికి వస్తుందని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చర్ల ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు పాలెం నాగమణి, ఎం.విజయశీల, సిఐటియు మండల కన్వీనర్ రాధాకుమారి తెలిపారు. ఐసిడిఎస్‌ను కేంద్ర ప్రభుత్వం బలహీన పరుస్తుందని, బడ్జెట్ కేటాయింపులో భారీగా కోత పెట్టి అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు మినీ టీచర్ల యొక్క ఉద్యోగ భద్రతను పేదల సందే పోషకాహారాన్ని ప్రమాదంలో నెట్టేస్తుందని విమర్శించారు. దేశవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్లు హెల్పర్లు మినీ టీచర్లకు గ్రాట్యీ చట్టాన్ని అమలు చేయాలని సుప్రీం కోర్టు తీర్పించింది. ఏడాది గడిచిపోయిన వాటి కేంద్ర ప్రభుత్వం కానీ రాష్ట్ర ప్రభుత్వం గాని చేరుకునే అమలు చేయటానికి సిద్ధం కావడం లేదని నాయకులు విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాలుగా అంగన్వాడీ టీచర్లకు ఇవ్వాల్సిన డీఏడీఏలు ఇవ్వటం లేదని వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు వారి పిల్లలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం జూలై 10వ తేదీన 10 కిలోమీటర్ల పాదయాత్ర జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఏ.సుజాత జూన్ 26వ తేదీన చర్లకు వస్తుందని, చర్ల బస్టాండ్‌లో సభను ఏర్పాటు చేస్తామని, ఈ జాతాలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి, రాష్ట్ర అధ్యక్షురాలు పద్మ, కోశాధికారి సునీత, సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.జే.రమేష్, జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మచారి, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి జి.పద్మ పాల్గొంటారని తెలిపారు. జాత జయప్రదానికి మండల వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించారు. యూనియన్ నాయకులు స్వరూప, కమల మనోహరి, విజయలక్ష్మి, వరలక్ష్మి పాల్గొన్నారు.

## పీడీఎస్‌యు మాజీ నాయకుడు రంగనాయకులకు నివాళులర్పించిన పోటు రంగారావు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



పీడీఎస్‌యు మాజీ నాయకులు రంగనాయకులు శుక్రవారం సాయంత్రం అనారోగ్యంతో ఖమ్మం పంపింగ్ వెల్ రోడ్‌లో అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహాన్ని మిత్రుడు సహచరులు మాజీ పీడీఎస్‌యు నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ.. రంగనాయకులకు పెరాలిస్ రాగా ట్రీట్మెంట్‌తో గత తొమ్మిది సంవత్సరాలుగా బెడ్‌కే పరిమితమైన రంగనాయకులకు వారి కుటుంబ సభ్యులు కంటికి రెప్పలా కాపాడుకుంటూ చిన్న పిల్లోని కంటే ఎక్కువగా సేవలందించారు. ఏ ప్రయత్నమూ ఫలించక చివరకు మృత్యువుతో పోరాడి ఓడిపోయారు. శుక్రవారం రాత్రి 11:30 గంటలకు మరణించారని తెలిపారు. మిత్రుడు రంగనాయకులకు జోహార్లు అర్పిస్తున్నాం అని అన్నారు. ప్రజా పంథా నాయకులు చంద్రశేఖర్, గోనకపల్లి వెంకటేశ్వర్లు, న్యూడెమోక్రసీ నాయకులు సాగర్, టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి విజయ్, ప్రజాపంథా ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఆవుల అశోక్, బందెల వెంకయ్య, శివ లింగం, పిడిఎస్‌యూ జిల్లా కార్యదర్శి వెంకటేష్, పాల్గొన్నారు.

## మధర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పిల్లలకు స్కూల్ బ్యాగులు వితరణ

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణంలోని కహెల్ అనాథ పిల్లల ఆశ్రమంలోని పిల్లలకు మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం జాగృత్ హాస్పిటల్ మేనేజర్ తోట కృష్ణ, పిఆర్‌టి కె.శివరాం ప్రసాద్ వారి సహకారంతో ఆశ్రమంలో చదువుకుంటున్న పిల్లలకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొవ్వుల మురళి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు లేని పిల్లలను చేరదీసి పిల్లలు బాగోగులు చూసుకుంటూ ఆశ్రమాన్ని నడపుతున్న నిర్వాహకులు వేణు, నర్సమ్మలని అభినందించారు. అలాగే ఈ ఆశ్రమంలోని పిల్లల కోసం బ్యాగులు అందజేసిన తోట కృష్ణ, శివరాం ప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. పిల్లలందరూ కూడా చదువు పట్ల శ్రద్ధగా ఉంటూ బాగా చదువుకోవాలని సూచించారు. అనంతరం పిల్లలకు అరటి పండ్లు అందజేశారు. అనాథ పిల్లలను ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని కోరారు.

## ప్రతి ఓటర్ మీ ఓటును సరిచూసుకోండి

-తహసిల్దార్ భగవాన్‌రెడ్డి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలంలోని ఓటర్లందరూ తమ ఓటును సరిచూసుకోవాలని తహసిల్దార్ భగవాన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మీ దగ్గరలోని బూత్ లెవెల్ అధికారుల వద్ద కానీ, మొబైల్‌లో గూగుల్ ప్లే స్టోర్ నందు గల ఓటర్ హెల్ప్‌లైన్ అనే యాప్ డౌన్‌లోడ్ చేసుకుని మీ దగ్గరలో ఉన్న ఓటర్ ఐడీ నెంబర్ ద్వారా మీ యొక్క కుటుంబసభ్యుల యొక్క ఓటు హక్కును పరిశీలించుకోవాలని, ఒకవేళ ఓటు లేకపోతే వెంటనే పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ జిరాక్స్, స్టడీ సర్టిఫికేట్ జిరాక్స్‌తో ఫార్మ్ 6 నందు స్థానిక బీఎల్‌వోకు కానీ, తహసిల్దార్ కార్యాలయంలో కానీ, మీ సేవా నందు కానీ ధరఖాస్తు చేసుకోవాలని శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.




# అన్ని వర్గాల అభ్యున్నతే బీజేపీ ప్రభుత్వ ధ్యేయం

**- బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 24:*



అన్ని వర్గాల అభ్యున్నతే బీజేపీ ప్రభుత్వ ధ్యేయం అని, ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో ఎంతో మేలు జరుగుతుందని బీజేపీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, జిల్లా ఉపాధ్యక్షులు జాడి దేవేంద్ర వరప్రసాద్, పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం భిక్షపతిలు అన్నారు. శనివారం వారు మణుగూరు మండలం, పట్టణంలో గడప గడపకు బీజేపీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 9 యేళ్లలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికి వివరించడం జరుగుతుందన్నారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా వైద్య భీమా కార్డులు జారీ చేయడంతోపాటు దేశ వ్యాప్తంగా అవసరమైన కోవిడ్ వ్యాక్సిన్ డోస్‌లు అందజేయడం జరిగిందన్నారు. అనంతరం కాసినకుంట చెరువును సందర్శించి అక్కడ జరుగుతున్న అక్రమ కట్టడాలు పరిశీలించినట్లు తెలిపారు. అక్రమ నిర్మాణాలను అధికారులు నిలిపి వేయాలని రాబోయే రోజుల్లో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని అని అన్నారు. బుల్డోజర్ ప్రభుత్వం అక్రమ నిర్మాణాలను కూల్చడం ఖాయమన్నారు. స్థానిక ఎమ్మెల్యే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆ పార్టీ నాయకులు ఈసాల వెంకటేశ్వర్లు, చిర్రా సరస్వతీ, లింగంపల్లి రమేష్, కుంజా రామకృష్ణ, ముత్యాల వెంకటేశ్వర్లు, తారా ప్రసాద్, బీరా రమేష్, పల్లపు కిషోర్‌బాబు, వెంకన్న, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దానధర్మ ట్రస్ట్ దోమ తెరల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 24:*



దానధర్మ ట్రస్ట్ ఛైర్మన్ గంటా రాధ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని బుగ్గ, బుడుగుల గ్రామంలో దోమ తెరలు పంపిణీ చేశారు. అనంతరం ఆమే మాట్లాడుతూ ఆదివాసీ గ్రామాల్లో 40 కుటుంబాలకు 120 దోమ తెరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో పర్యటించిన డీఎంఎస్(ఎలక్ట్రికల్) ఎస్.ఆనందవేల్

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 24:*



సింగరేణి కాలరీస్ కంపెనీ మణుగూరు ఏరియాలో శనివారం డైరెక్టర్ ఆఫ్ మైన్ సేఫ్టీ(ఎలక్ట్రికల్) ఎస్.ఆనందవేల్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన కేపీయూజీ మైన్, అండర్‌గ్రౌండ్, ఓపెన్ కాస్ట్‌లోని సబ్ స్టేషన్లను సందర్శించి పరిశీలించారు. ఆయా గనుల్లో అన్ని పరికరాల నిర్వహణ, తీసుకుంటున్న భద్రతా జాగ్రత్తలు తనిఖీ చేశారు. విద్యుత్ పరికరాలు పరిశీలించారు. సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్‌పై అధికారులతో సమీక్షించారు. ఏరియా జీఎం దుర్గం రామచందర్, జి.నాగేశ్వరరావు, జె.వెంకటరమణ, ఎం.నర్సి రెడ్డి, బి.వెంకటేశ్వర్లు, మధుబాబు, విజయ్‌పాల్, నబీ, సీవీ రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## తప్పులు దొర్లిన ఓటు గుర్తింపుకార్డులను సరిచేసుకోండి

*అశ్వాపురం,జూన్24,ప్రభాతవార్త.*



తప్పులు దొర్లిన ఓటుగుర్తింపు కార్డులను సరిచేసుకునేందుకు ఇదే సరియైన అవకాశమని మండల ప్రజలకు తహశీల్దార్ ఎం.ఎ రాజు తెలిపారు.బూత్ లెవల్ ఆఫీసర్లు ఇంటింటి సర్వే చేపడుతున్నారని, లేదా గూగుల్ ప్లే స్టోర్‌లో ఓటర్ హెల్ప్‌లైన్ డౌన్‌లోడ్ చేసుకొని ఓటర్ ఐడీ ద్వారా కుటుంబసభ్యుల ఓటు గుర్తింపు కార్డులను పరిశీలించుకోవచ్చని తెలిపారు. నూతన ఓటరు ఫారం 6కు పాస్‌పోర్ట్ ఫొటో,ఆధార్ కార్డు జిరాక్స్,స్టడీ సర్టిఫికెట్ జతచేసి స్థానిక బూత్ లెవల్ ఆఫీసర్లకు గాని తహశీల్దార్ కార్యాలయంలోగాని అందజేయాలని తెలిపారు.

## కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 24:*



సింగరేణి సంస్థలో పని చేసే కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని కాంట్రాక్టు కార్మికుల సంఘం(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు అన్నారు. ఆయన శనివారం ఏరియాలో నిర్వహించిన అడ్డా మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తిలో కాంట్రాక్టు కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ వారి సమస్యలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో దశల వారి ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చే నెల 7న కలెక్టరేట్ వద్ద ధర్నా, 14,15 తేదీల్లో జీఎం కార్యాలయం వద్ద దీక్షలు, 21,22న హెడాఫీస్ వద్ద 48 గంటల దీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అందరూ ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గద్దల శ్రీనివాసరావు, నర్సింహారావు,కృష్ణయ్య, రవి, మధవరావు, లక్ష్మి, రాంబాబు, వీరస్వామి, రాజు, అమృతరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 24:*

నేడు లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. మణుగూరు ఏరియా ఇల్లందు క్లబ్ నందు ఉదయం 10:30 గంటలకు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు లయన్స్ క్లబ్ ఆప్ మణుగూరు చార్టర్ ప్రసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు శనివారం తెలిపారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా గాజుల పూర్ణచందర్‌రావు, ఎస్‌కే మీరాహుస్సేన్, అడబాల నాగేశ్వరరావులు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు.

## స్టేషన్‌ఘన్‌పూర్ వాసి జీడి ప్రసాద్‌కు సన్మానం

*స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 24 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర గోల్కొండ హ్యాండిక్యాఫ్ట్ ప్రధాన కార్యాలయంలో స్టేషన్‌ఘన్‌పూర్ వాసి, పంచకళా హ్యాండి క్రాఫ్ట్స్ అండీక్రాఫ్ట్ ఆర్టిసన్స్ అసోసియేషన్ అధ్యక్షులు జీడి ప్రసాద్ తెలంగాణరాష్ట్ర అవార్డు గ్రహీత కావడం తెలంగాణ రాష్ట్ర హస్తకళా అభివృద్ధి సంస్థ బొల్లం సంపత్‌కుమార్. డా.బుధప్రకాష్ జ్యోతి ఐఏఎస్ చేతుల మీదుగా శనివారం సన్మానం చేయడం జరిగింది. గోల్కొండ హస్తకళా మాజీ మేనేజర్ రజాక్, మసుబ్, శ్రీపని, ఉష పాల్గొన్నారు.

## రామాలయ నిర్మాణానికి ప్రతిఒక్కరూ సహకరించాలి

*అశ్వాపురం,జూన్24,ప్రభాతవార్త.*



మొండికుంటలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి ప్రతిఒక్కరూ సహకరించాలని సర్పంచ్ మర్రి మల్లారెడ్డి కోరారు.గ్రామస్తుల కోరికమేరకు మొండికుంట పాత గ్రామపంచాయతీ కార్యాలయం ముందున్న పురాతన షాపింగ్ కాంప్లెక్స్‌ను కూల్చివేసి అదే స్థలంలో రామాలయ నిర్మాణానికి గతనెలలో భూమిపూజ చేశారు.ఆలయ నిర్మాణపనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.భూమి లెవల్ నిర్మాణపనులు పూర్తికావడంతో శనివారం గర్భగుడి నిర్మాణంకొరకు శనివారం గ్రామస్తులు ఆలయనిర్మాణ ప్రదేశంలో సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో సమావేశమైనారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆలయనిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలని,గర్భగుడి నిర్మాణానికి గ్రామంలోని ప్రతి ఇంటికి ఇటుకలను చేరవేస్తామని,ఇంటివద్ద పూజా కార్యక్రమం నిర్వహించాక,పురోహితులు తెలిపిన శుభముహుర్తాన ఇటుకలను గర్భగుడి వద్దకు చేర్చాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,ఇంటెలిజెన్స్ ఎఎస్సై కాసరబాద శ్రీను,గ్రామస్తులు రేసు బిక్షంరెడ్డి,ఎడ్ల ప్రతాప్‌రెడ్డి,మిట్టకంటి వెంకటరెడ్డి,పాటి మన్మథరెడ్డి,కందాల ఈశ్వర్, మహిళలు, యవకులు,ఆలయ నిర్మాణ కమిటిసభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి ముదిరాజులకు క్షమాపణ చెప్పాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 24 ప్రభాతవార్త :*

హుజురాబాద్‌లో ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి జీఎస్‌ఆర్ జర్నలిస్టు అజయ్ ముదిరాజును అసభ్య పదజాలంతో తిడుతు ముదిరాజు జాతిని అవమానపరుస్తు ముదిరాజ్ జాతిని అవహేలన చేసి దాడిచేసినందుకు నిరసనగా డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై మత్స్య పారిశ్రామిక సొసైటీ ఘన్‌పూర్ అధ్యక్షుడు మునిగెల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ముదిరాజులంతా రాస్తారోకో నిర్వహించారు. అనంతరం కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అగ్రకులానికి చెందిన కౌశిక్‌రెడ్డి ముదిరాజులు, బహుజన బిడ్డలంటే చిన్నచూపు ఉందని అన్నారు. అందుకే అహంకారంతో ముదిరాజు జర్నలిస్ట్ అజయ్‌ని దుర్భాషలాడాడని మండిపడ్డారు. ఈవిషయమై సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ వెంటనే స్పందించి కౌశిక్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలని కోరారు. కౌశిక్‌రెడ్డి యావత్ బీసీ, బహుజన, ముదిరాజ్ సమాజానికి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల కౌశిక్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్రంలో తిరగనియ్యకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు.

# మళ్లీ రాజకీయాల్లోకి మడత దంపతులు

**- ఇల్లెందులో నేడు క్యాంపు కార్యాలయం ప్రారంభం- మడత రాకతో మారనున్న ఇల్లెందు పట్టణ రాజకీయాలు**

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

కొన్ని రోజులుగా నిశ్శబ్దంగా ఉన్న ఇల్లెందు రాజకీయాలు ఒక్కసారి మళ్లీ చర్చనీయాంశంగా మారాయి. ఈ ఏడాది చివరికి అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పలు రాజకీయ పార్టీలు ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నాయి. అధికార పార్టీ ఇప్పటికే నియోజకవర్గంలో ఆత్మీయ సమ్మేళనాలతో ఒక విడత ప్రచారం ముగిసినట్లైంది. మరో పక్క కాంగ్రెస్ నుంచి తామంటే తాము పోటీలో నిలవబోతున్నామంటూ తమకుతామే అభ్యర్థులుగా ప్రకటించుకొని గ్రామగ్రామాన తిరుగుతున్నారు. కర్ణాటక రాష్ట్ర ఎన్నికల ఫలితాల తర్వాత రాష్ట్రంలో ఒక్కసారిగా రాజకీయాలు మారిపోతున్న ప్పటికీ ఇల్లెందు రాజకీయాలు భిన్నంగా ఉంటుంటాయి. ఒకవైపు భారతీయ జనతా పార్టీ ఇంటింటికి కార్యక్రమంతో ప్రచారం చేస్తుండగా, న్యూడెమోక్రసీ మూడు ముక్కలై ఎవరికి వారే తమ పట్టును చూపించుకునే ప్రయత్నంలో ఉన్నారు. సీపీఐ, సీపీఎంలు కూడా ఆయా పార్టీల అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటే అదే రీతిలో వ్యవహరించనున్నాయి. దీనితో నియోజకవర్గ వ్యాప్తంగా ఒకెత్తు రాజకీయ వేడి మొదలైనట్లు అయింది.

గత మున్సిపల్ ఎన్నికల తర్వాత స్తబ్దతగా ఉన్న మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌడ్, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ మడత రమలు తిరిగి రాజకీయాల్లోకి రాబోతుండంతో పట్టణ రాజకీయాలు వేడెక్కనున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డుల్లో తమ అనుచరులు, ప్రజల అభిప్రాయం మేరకు ప్రత్యక్ష్య రాజకీయాల్లోకి రానున్నట్లు తెలుస్తుంది. గత మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకి రెబల్ అభ్యర్థులను నిలిపి గట్టి పోటీ ఇచ్చారు. అనంతరం రాజకీయాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. రాజకీయాలకు దూరంగా ఉన్నా, ప్రజలతో మమేకమౌతూ మడత దంపతులు ప్రజలతోనే ఉంటున్నారు. సేవే మార్గంగా పనిచేస్తూ వస్తున్నారు. అదే క్రమంలో ప్రజల అభీష్టం మేరకు ఏ రాజకీయ పార్టీలో చేరేది నిర్ణయం కూడా తీసుకోనున్నారు.

**నేడు ఇల్లెందులో మడత క్యాంపు కార్యాలయం ప్రారంభం**

మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌడ్ ఆదివారం ఇల్లెందు పట్టణంలో క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించబోతున్నారు. సహజంగా కార్యాలయం ప్రారంభించడం వేరు. కానీ.. తన అనుచర వర్గం పట్టణం మొత్తం ఇంటింటికి తిరిగి క్యాంపు కార్యాలయానికి రావాలంటూ కరపత్రాలు పంచుతూ ప్రచారం చేయడం కొత్తగా కనిపిస్తోంది. ప్రజల కోరిక మేరకే క్యాంపు కార్యాలయం ప్రారంభిస్తున్నట్లు తాను చెప్పుకొస్తున్నారు. గత కొన్నేళ్లుగా ఆయన యువత సహాయంతో అడుగులు వేస్తుంటారు. పట్టణంలో ఎన్నో కార్యక్రమాలు చేయడం ఆయనకు కలిసొచ్చిన తీరు. గణపతి ఉత్సవాలు, దసరా ఉత్సవాలు ఇలా అనేక కార్యక్రమాలు చేసిన ఘనత మడత సొంతం అని చెప్పొచ్చు.



**మారనున్న ఇల్లెందు రాజకీయ సమీకరణాలు..**

వెంకట్‌గౌడ్ ఇల్లెందులో క్యాంపు కార్యాలయం ప్రారంభించడానికి శ్రీకారం చుట్టడంతో పట్టణ రాజకీయ సమీకరణాలు కూడా శరవేగంగా మరనున్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఆయన ఏ పార్టీవైపు వెళ్తారు అనేది మాత్రం ప్రజలు, అభిమానుల అభిప్రాయానికే వదిలినా, ఆయన ఇప్పటికే ఒక స్పష్టతతోనే ఉన్నారని చర్చించుకుంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్‌లో ఉంటూ తన సత్తాను ఇల్లెందు పట్టణంలో ఓట్ల రూపంలో చూపించారు. మళ్లీ వచ్చే మున్సిపల్ ఎన్నికలకు రెండేళ్ల ముందుగానే ప్రణాళికతో అడుగులు వేస్తూ, అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన సత్తా చూపిస్తే మున్సిపల్ ఎన్నికల నాటికి పునాది వేయోచ్చన్న వ్యూహంతో ఉన్నట్లు తెలుస్తుంది. క్యాంపు కార్యాలయం ప్రారంభం తర్వాత రాజకీయ ప్రవేశం ఏ పార్టీలోకి అనేది వేచి చూడాల్సిందే..

-

# సింగరేణి యాజమాన్యం అన్ని కార్మిక సంఘాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలి

**- ఎన్నికల వాయిదా రాష్ట్రష ప్రభుత్వ ఆలోచన- యాజమాన్యం అడ్డు పడటంతో కార్మిక సంఘాల సమావేశం రద్దు**

**- జీఎల్‌బీకేఎస్ ప్రధాన కార్యదర్శి సీతారామయ్య**

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**

సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిపేందుకు శనివారం డీవైసీఎల్‌సీ (సెంట్రల్) వద్ద జరగాల్సిన కార్మిక సంఘాల సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు రాత్రి ఎన్నికల అధికారి తెలియజేశారని, ఎన్నికలు జరగకుండా చేయాలనే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సమావేశం రద్దు చేశారని జీఎల్‌బీకేఎస్ సెంట్రల్ ప్రధాన కార్యదర్శి జె.సీతారామయ్య తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఇప్పుడు సింగరేణిలో ఎన్నికలు జరిపేందుకు ముఖ్యమంత్రి సిద్ధంగా లేరని, యాజమాన్యం, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘాలు తెరవెనక ఉండి వాయిదా వేయిస్తున్నాయని ఆరోపించారు. ఎన్నికలు జరిగే అవకాశం లేనందున కార్మికుల సమస్యల



పరిష్కారానికి సింగరేణిలో ఉన్న అన్ని కార్మిక సంఘాలకు ఇకే విధంగా ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల కాలపరిమితి రెండేళ్లు ఉండాలని, అర్హత కలిగిన 14 సంఘాలకు 10 సంఘాల అభిప్రాయాలను చెప్పారని, సెంట్రల్ కార్మికశ్శాఖ నుంచి 2 ఏళ్ల కాలపరిమితికే వచ్చిందని తెలిపారు. యాజమాన్యంకు రెండేళ్లు ఇష్టం లేదని అందుకే నాలుగేళ్లు ఉండాలని కోరిందని తెలిపారు. దీనిపై జూన్ 13న జరిగిన సమావేవంలో ఎన్నికల అధికారి రెండేళ్లు ఉంటుందని స్పష్టం చేశారని గుర్తు చేశారు. యాజమాన్యంతో కలిసి తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, 4 ఏళ్ల కొరకు ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. యాజమాన్యంతో కలిసి సంఘాల వైఖరి వల్ల ఈనెల 13న ఎన్నికల ప్రకటన విడదల చేయలేదని ఆయన తెలిపారు. 2019లోనే గుర్తింపు ఎన్నికలు జరగాలని కార్మికుల సమస్యల పరిష్కారంలో 4 ఏళ్లుగా యూనియన్‌ల ప్రాతినిధ్యం లేకుండా చేస్తున్నారని విమర్శించారు. ఎన్నిలకు జరిగే వరకు 1998కి ముందున్న పద్ధతిలో అన్ని కార్మిక సంఘాలను సమస్యల పరిష్కారానికి పిలవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఎండి రాసుద్దీన్, జిల్లా కార్యదర్శి రాంసింగ్, నాయకులు కొండపల్లి శ్రీనివాస్, ఎల్.రవి, పి.లింగయ్య, మంద లక్ష్మినారాయణ, సక్రు, కాంతారావులు పాల్గొన్నారు.

## వడగళ్ల వర్షం పంట నష్టం రైతుల ఖాతాల్లో జమ

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**



ఏప్రిల్ నెలలో కురిసిన వడగళ్ల వర్షానికి మొక్కజొన్న, మామిడి తోటల పంట నష్టం జరిగిన రైతులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన రూ.10 వేలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఇల్లెందు మండల పరిషత్ ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఎంపీపీ చీమల నాగరత్నమ్మ అధ్యక్షతన శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం జరిగింది. మండలంలో 1588 మందికి రూ.30 లక్షలను రైతుల ఖాతాల్లో జమ చేశారని దీనికి సహకరించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్‌కుమార్, ఎంపీటీసీలు మండల రాము, పూనెం సురేందర్, మెట్ల శిరోమణి, పూనెం లింగమ్మ, బోడ రాము, దనసరి శాంతమ్మ, మండల కోఆప్షన్ సభ్యుడు ఘాజి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మహాసభలను విజయవంతం చేయండి

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**

ఈనెల 27న పాల్వంచలో జరిగే మహాజన సోషలిస్ట్ పార్టీ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా మహాసభలకు మంద కృష్ణ మాదిగ రాక సంధర్భంగా రొంపేడు గ్రామంలో శనివారం గ్రామ సభ ఏర్పాటు చేశారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి వంగూరి ఆనందరావు మాదిగా మాట్లాడుతూ మహాసభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. మెంతిన వసందరావు మాదిగ, ఇనగంటి నరేష్‌మాదిగల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడుగా కొంద్రు పృథ్వీ మాదిగ, ప్రధాన కార్యదర్శి కొంద్రు నాగరాజు మాదిగ, ఉపాధ్యక్షులుగా కోనూరు శరత్ మాదిగ, ప్రచార కార్యదర్శిగా రామకృష్ణ మాదిగ, సహాయ కార్యదర్శింగా ఆదర్ల కార్తీక్ మాదిగ, కోశాధికారిగా ఆదరణ టోని మాదిగ, ప్రచార కార్యదర్శిగా బొమ్మెర సిద్ధార్థ మాదిగ, కాంపాటి వంశీ, బొమ్మెర శశిర్ధన్, మహిళా సమైక్య గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా కొద్రు ఇందిరమ్మ, అధికార ప్రతినిధిగా కొంద్రు ఏసమ్మ, గౌరవ అధ్యక్షరాలుగా వేరక్క, కమిటీ సభ్యులుగా బుజ్జమ్మ, లావణ్య, ముత్తమ్మ, ముత్యాలు, సుశీల, కోటమ్మ, సుగుణ, లలిత, జయమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




## ఈ నెల నుంచే సింగరేణి కార్మికులకు కొత్త వేతనాలు

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



సింగరేణి కార్మికులకు జూన్ నెల నుంచే కొత్త వేతనాలు ఇవ్వనున్నారని టీబీజీకేఎస్ ఇల్లెందు ఏరియా ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్ శనివారం తెలిపారు. టీబీజీకెఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, అధ్యక్షుడు వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిరియాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్యలు సింగరేణి సంస్థ సీఎండీతో మాట్లాడి, వేజ్‌బోర్డు పూర్తి అయినందున, సింగరేణి కార్మికులకు కొత్త జీతాలు జూన్ నెల నుంచే ఇవ్వాలని, ఇప్పటికే రెండు సంవత్సరాలు వేజ్‌బోడర్డు ఆలస్యం అయిందని, కార్మికులు కొత్త జీతాల కోసం ఎదురు చూస్తున్నారని చేసిన విజ్ఞప్తి మేరకు జూన్ నెల వేతనాలు కొత్తవి వర్తించేలా ఇవ్వడానికి సీఎండి అంగీకరించాలరని తెలిపారు. ఇప్పటికే ప్రాసెస్ మొదలైందని, కొత్త బేసిక్‌కు కూడా ఎస్ఏపి కంప్యూటర్లలో ఎక్కించారని రంగనాథ్ వివరించారు.

## కొత్త డ్రామాకు తెరలేపిన టీబీజీకెస్

**- జాతీయ సంఘాల కృషితోనే నూతన వేతనాలు**

**- జూన్ నెలలో వస్తుంటే తమ కృషి అనిచెప్పడం సిగ్గు చేటు : సారయ్య**

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



జాతీయ సంఘాలు సాధించిన వేతన ఒప్పందం ఇది కేంద్ర మంత్రితో ఐదు సంఘాలు మాట్లాడి ఉత్తర్వులు జారీ చేయిస్తే నూతన వేతనాలు వస్తున్నాయని ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య తెలిపారు. కోలిండియా ఛైర్మన్ కృషితో వస్తున్నాయని, టీబీజీకెఎస్ ఒప్పందం కాదని కార్మికులు గమనిస్తున్నారని తెలిపారు. దొంగ నాటకాలు అధికారులు వేతన ఒప్పందంను ఆపండని తమ వేతనాల కంటే కార్మికుల వేతనాలు పెరుగుతున్నాయని డీపీఈ గైడ్‌లైన్స్‌కు లేక రాస్తే నోరుమూసుకొని కూర్చుని నేడు జాతీయ సంఘాల కృషితో ఈనెల వేతనాలు వస్తుంటే తామే సాధించామని డబ్బా కొట్టుకోవడం సిగ్గు చేటన్నారు. కొత్త వేతనాలు చెల్లించాలని ఎప్పుడు లేఖ రాశారో చూపించాలని డిమాండ్ చేశారు. గుమ్మడి కాయ దొంగ అంటే బుజాలు తరుముకున్నట్లు ఉందని, టీబీజీకేఎస్ వైఖరి అన్నారు. జాతీయ సంఘాల సాధించిన ఒప్పందం కార్మికుల విజయమని కార్మికులు గమనిస్తున్నారని తెలిపారు. నక్క వినయాలు మానుకొని తమ కవిత, వెంకట్రావు, మల్లయ్యల కృషి అనడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని, తప్పుడు ప్రకటనలు మానాలని ఆయన హితవు పలికారు.

## ఫారెస్ట్ భూములను పరిశీలించిన ఏఐజీఎఫ్



**ఇల్లెందు, ప్రభాతవార్త :**

సింగరేణి ఇల్లెందు ఏరియాలోని కోయగూడెం ఓపెన్ కాస్ట్ ఏరియాలో అసిస్టెంట్ ఇన్స్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ హైదరాబాద్ రీజియన్ (సెంట్రల్ విభాగం) కైలాష్ బీమ్రావ్ బావర్కు శనివారం ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్‌తో కలిసి పర్యటించారు. తొలుత ఏరియాకు వచ్చిన ఏఐజీఎఫ్ (సి) కైలాష్ బీమ్రావ్ బావర్కు అధికారులు ఘన స్వాగతం పలికారు. కోయగూడెం ఓపెన్‌కాస్ట్‌ను సందర్శించి పరిశీలించారు. ఓపెన్ కాస్ట్ వ్యూ పాయింట్ నుంచి ఆయా గనులలో చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ చర్యలను పరిశీలించారు. పని ప్రదేశాల్లో పర్యటించి పర్యావరణ నిబంధలను అమలు పరుస్తున్న తీరుని, గని ఫ్లడ్ ప్రొటెక్షన్ బాండును పరిశీలించారు. ఓసీ ప్రాంతంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సింగరేణి ఫారెస్ట్ అడ్వైజర్ సురేంద్ర పాండే, జీఎం ఎస్టేట్స్ రవిప్రసాద్, ప్రాజెక్టు అధికారి ప్రహ్లాద్, గని మేనేజర్ సౌరబ్ సుమన్, ఏరియా ఎన్విరాన్మెంట్ అధికారి ధనుంజయరెడ్డి, కార్పోరేట్ ఎన్విరాన్మెంట్ అధికారి హరినారాయణ, ఏస్టేట్ అధికారులు మహేశ్వర్, శివకుమార్, తావుర్యానాయక్, ఎఫ్‌డీవో అప్పయ్య, ఎఫ్ఆర్‌వో రెహమతుస్సేన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మండలంలో మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ పర్యటన

## - గ్రామాల్లో నీటి ఎద్దడిపై క్షేత్రస్థాయి పరిశీలనన-సిఇని సత్కరించిన ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి





అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

మిషన్ భగీరథ రాష్ట్ర స్థాయి బృందం శనివారం మండలంలో నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో పర్యటించి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మండలంలో ఇటీవల కాలంలో పర్యటించిన నేపథ్యంలో పలు గ్రామాల ప్రజలు నీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళారు. దీంతో ఎమ్మెల్యే విషయాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్ళగా వెంటనే స్పందించిన ఆయన మిషన్ భగీరథ అధికారులకు సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ మేరకు మిషన్ భగీరథ (ఆర్‌డబ్ల్యూఎస్) చీఫ్ ఇంజనీర్ కె శ్రీనివాస్ తన బృందంతో మండలంలోని నారాయణపురం, వినాయకపురం, ఆసుపాక, కుదుములపాడు, గుమ్మడవల్లి, నందిపాడు, ప్రాజెక్టు, నెమలిపేట, పెంచికలపాడు, రంగాపురం, గాండ్లగూడెం తదితర గ్రామాలలో పర్యటించి ప్రజలతో మాట్లాడి మంచినీటి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. నీటి సమస్య పరిష్కారానికి సంబంధించి చర్చించారు. కాగా మండలానికి మొదటి సారి వచ్చిన ఆర్‌డబ్ల్యూఎస్ సిఇ శ్రీనివాస్‌ను స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో మిషనన భగీరథ అధికారులు డిఇఇ అభిషేక్, ఈఈ తిరుమలేష్, ఎఇఇ శ్రీనివాస్, సలీం, ఎఇ లక్ష్మి, ఎంపిడిఓ శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు మోహన్‌రెడ్డి, వెంకట నర్సింహం, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను కలిసిన టిజీవో

దమ్మపేట ఏజెన్సీ,జూన్ 24, ప్రభాతవార్త:



ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాక మంత్రి, టీజీవో వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాసగౌడ్‌ను హైదరాబాదులోని ఆయన నివాసంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిజివో అధ్యక్షులు వెంకటపుల్లయ్య, జిల్లా కార్యదర్శి విజయ్, ఉపాధ్యక్షులు డా. మన్యం రమేష్ బాబు, లు శనివారం మర్యాధపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు భద్రాద్రి కొత్తగూడెంలో టిజివో కార్యాలయానికి స్థలం కేటాయించాలని, సాధారణ బదిలీలు చేపట్టాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. దీనిపై మంత్రి సానూకూలంగా స్పందించారని తెలిపారు.

## "సికెల్ సెల్ అనీమియా" పై సిబ్బందికి శిక్షణ



అన్నపురెడ్డిపల్లి, జూన్ 24 , ప్రభాతవార్త

"సికెల్ సెల్ అనీమియా" ( వారసత్వంగా సంక్రమించే రక్తకణాల రుగ్మత ) పై మండల పరిధిలోని ఎ ర్రగుంట ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి ప్రియాంక శనివారం సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "సికెల్ సెల్ అనీమియా" అనే వ్యాధి కారణంగా రక్తకణాలు తమ స్వభావాన్నికోల్పోయి కొడవలి ఆకారంలోకి మారుతాయని, దీనివల్ల త్వరగా అలసి పోవటం, రక్తం గడ్డకట్టటం, చేతులు, కాళ్ళ వేళ్ల వాపులతో పాటు విపరీతమైన నొప్పులు రావటం, రక్త హీనత, తరచూ వ్యాధుల బారీన పడటం లాంటిలక్షణాలు ఉంటాయన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని గిరిజన జిల్లాలలో "సికెల్ సెల్ అనీమియా" వ్యాధి గ్రస్తులను గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసిందని, అప్పుడే పుట్టిన పిల్లల నుండి 40 సంవత్సరాల వయసు వారి వరకు రక్తపరీక్షలు నిర్వహించటం జరుగుతుందని, మండలంలోని విద్యార్థులు, ప్రజలు ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సిబ్బంది పూలమ్మ, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య,నాగేశ్వరరావు, శారారాణి, జయలక్ష్మి, ఆశాలు పాల్గొన్నారు.

## సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ ప్రారంభం

మహబూబాబాద్, జూన్24, ప్రభాతవార్త

తెలంగాణ వైద్యశాఖ ఆధ్వర్యంలో సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్‌ను శనివారం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు, హోంమంత్రి మహ్మద్‌అలీ, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌లు 18జిల్లాల్లో ఈ కేంద్రాలను ప్రారంభించినట్లు జిల్లా వైద్యశాఖ అధికారి హరీష్‌రాజు తెలిపారు. దీనిలో సూపర్‌స్పెషలిస్ట్ నియోనేటాల జిస్ట్‌చే 24గంటల పర్యవేక్షణలో ఈ సెంటర్‌లు పనిచేయడం జరుగుతుం దన్నారు. అప్పుడే పుట్టిన శిశువు నుండి 28రోజుల వరకు ఏ చిన్న స మస్య వచ్చినా టాబ్‌లో ప్రత్యేక్షంగా బేబిని చూపించి వైద్యసేవలు అందిం చడం జరుగుతుందన్నారు. దీనివల్ల రిఫరెన్స్ తగ్గి నాణ్యమైన వైద్యం అందించడం ద్వారా శిశుమరణాల రేటు తగ్గించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, జిల్లా ఇమ్మునిజేషన్ అధికారి డాక్టర్ రాజ్‌కుమార్, ఎస్ఎన్‌సియు నోడల్ అధికారి డాక్టర్ అయెషాబేగం, డిపివో రుక్మొద్దిన్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## గ్రూప్-4పరీక్ష వ్రాసే అభ్యర్థులు నిబంధనలు పాటించాలి

మహబూబాబాద్, జూన్24, ప్రభాతవార్త

గ్రూప్-4 పరీక్ష వ్రాసే విద్యార్థులు ఒకరోజు ముందుగానే పరీక్ష కేంద్రాన్ని సందర్శించి వివరాలు తెలుసుకొవాలని జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. జూలై 1 నిర్వహించే పరీక్షకు 14,207మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయనున్నందున 46కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 8గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని 9.45గంటల వరకే పరీక్ష కేంద్రం లోనికి అనుమతిస్తారన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి సహాయం



అశ్వారావుపేట రూరల్, జూన్ 24 ప్రభాతవార్త:

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి శనివారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో సహాయం చేశారు. మండల పరిధిలోని మల్లాయిగూడెం గ్రామ పంచాయతీ తాటినాగులగుంపు గ్రామానికి చెందిన కుంజా నాగమ్మకు చెందిన ఇల్లు విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో ప్రమదానికి గురై కాలిపోయింది. దీంతో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి డేగల రామచంద్రరావు ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి నిత్యావసర సరుకులు, బియ్యం, దుప్పట్లు జనసేన పార్టీ తరపున అందజేశారు. ప్రభుత్వం తరపున మీకు నష్టపరిహారం అందేలా జనసేన చూస్తుందని, మీకు న్యాయం జరిగేంత వరకూ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు ఇస్లావత్ వినోద్ నాయక్, మల్లం రామకృష్ణ, బద్దిరెడ్డి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలకులు



అశ్వారావుపేట రూరల్, జూన్ 24 ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని దిబ్బగూడెం పంచాయతీ దురదపాడు గ్రామంలో ధర్మల శ్రీరాములు అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు రైతు వ్యతిరేక, కూలి వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారని వీటికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలన్నారు. రైతులకు కల్తీ లేని విత్తనాలు, ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎఐపికెఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అద్యక్షునిగా పండ ముత్యాలు, కార్యదర్శిగా కంగాల కన్నయ్య, కోశాధికారిగా గొంది లక్ష్మణరావులను, అదే విధంగా ఎఐపికెఎంఎస్ అధ్యక్షునిగా కంగాల వెంకటేష్, కార్యదర్శిగా ధర్మల శ్రీరాములు, కోశాధికారిగా పొట్ట మోహన్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోకినేపల్లి ప్రభాకర్, కంగాల కల్లయ్య, వాసం బుచ్చిరాజు, కంగాల వెంకటేష్, కుంజ లక్ష్మి, పూసం శారద, కొమరం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి అనుచరులతో సమావేశం



దమ్మపేట ఏజెన్సీ,జూన్ 24, ప్రభాతవార్త:

దమ్మపేట మండల కేంద్రంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో అశ్వారావుపేట నాయకులు జారె ఆదినారాయణ అధ్యక్షతన ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జారె ఆదినారాయణ మాట్లాడుతూ జూలై మొదటి వారంలో మాజీ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ నేత్రంలో కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్న సందర్భంగా పొంగులేటి అభిమానులు, కార్యకర్తలు, కాంగ్రెస్ సానుభూతి పరులు, నాయకులు, కార్యకర్తలు అధిఖ సంఖ్యలో పాల్గొని భారీ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట్రామరావు, మాజీ ఎంపీపీ పానుగంటి సత్యం ఇతర నాయకులను కలిసి కాంగ్రెస్ పార్టీలో కలిసి పని చేద్దామని అన్నారు. ఈ సమావేశంలో మల్కారం ఎంపిటీసీ నాయుడు శ్రీను, చామర్తి గోపి శాస్త్రి, చిన్నం శెట్టి యుగంధర్, పర్వతనేని ప్రసాద్, ఎ ర్రగొర్ల రాధయ్య, సాయిరి నర్సింహారావు, రావు పండు, పసుమర్తి పెదబాబు, సంగసాని శ్రీధర్, నాగేంద్రరావు, మల్లేశ్వరరావు, ముల్లపూడి వెంకట్రావు, రొయ్యుల కుమార్, జెట్టి వెంకటేశ్వరరావు, పూనెం వెంకటేశ్వరరావు, సురేష్, చెన్నం శెట్టి మధు, రామచంద్రరావు, బాలు, బాలకృష్ణ,సత్తిబాబు , పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు సహకరించండి

అన్నపురెడ్డిపల్లి, జూన్ 24, ప్రభాతవార్త



మండలంలో శాంతి భద్రతలకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని సిఐ ఇస్లావత్ శ్రీనివాస్ కోరారు. నూతనంగా బాద్యతలు స్వీకరించిన తరువాత శనివారం పోలీస్‌స్టేషన్ ఆయన సందర్శిం చారు. స్టేషన్‌లోని పలు రికార్డులను, పరిసరాలను పరిశీలించి మండలంలోని పరిస్థితులనుస్థానిక యస్.ఐ షాహినాను అడిగి తెలుసుకున్నారు. అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైనచర్యలు తప్పవని, శాంతిభద్రత రక్షణ విషయంలో తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అశ్వారావుపేట రూరల్, జూన్ 24 ప్రభాతవార్త:

శనివారం జరగాల్సిన 33కెవి మరమ్మత్తు పనులు వర్షం కారణంగా నేడు అనగా ఆదివారం 25వ తేదీ జరుగుతున్న నేపథ్యంలో అశ్వారావుపేట మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్‌శాఖ ఎడిఇ బి వెంకటేశ్వర్లు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని వినాయకపురం సబ్‌స్టేషన్‌లో 33/11కెవి లైన్ మరమ్మత్తుల నేపథ్యంలో వినాయకపురం, నారాయణపురం, గంగారం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 7గంటల నుండి మద్యాహ్నం 12గంటల వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కావున వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## శ్రీనన్న చేరిక బహిరంగ సభను జయప్రదం చేయండి



**కామేపల్లి, జూన్ 24 ప్రభాతవార్త:**
మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనన్న సారధ్యంలో నిర్వహిస్తున్న చేరికల బహిరంగ సభను జయప్రదం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య,డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అభిమానులకు పిలుపునిచ్చారు.కామేపల్లి మండలం కొత్త లింగాల ధనలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో శనివారం మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పొంగులేటి శ్రీనన్న అభిమానుల సమావేశంలో కోరం కనకయ్య ప్రసంగించారు.వచ్చే నెల 2న ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహించి కాంగ్రెస్ పార్టీలో శ్రీనన్న చేరుతుండటంతో అభిమానులతో సమావేశం విజయవంతంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు.రాష్ట్రంలో కేసీఆర్ నియంతృత్వ పోకడలకు విసిగిపోయిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు భారీ ఎత్తున బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి ఇతర పార్టీలకు వలస వెళ్ళిపోతున్నారని, అందులో భాగంగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి నమ్మకద్రోహం చేయడం వలన, అభివృద్ధి మాటల్లో తప్ప చేతలల్లో లేకపోవడం వలన శ్రీనన్నకు మద్దతుగా అందరం భారీ జన సమీకరణ చేసి బహిరంగ సభలో పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో నాయకులు బానోత్ నర్సింహనాయక్,ముత్తబోయిన రామ్మూర్తి, ఇట్టా శ్రీనివాసరావు, పాప్యానాయక్, వెన్ను కృష్ణయ్య, ఇమ్మడి రామనాథం, ఉపేందర్,వీరన్న, లకావత్ రాములు, తడికమళ్ళ ప్రసాదు, సత్తివీరబాబు, పరిమిశెట్టి సాంబయ్య, గుగులోత్ కిషన్, మేకపోతుల మహేష్, మేకల లక్ష్మీనారాయణ,తొండల ముత్తయ్య, శీలం పుల్లయ్య, ఎస్‌కె మధర్ సాహెబ్, బండి నర్సింహారావు, దేరంగుల తిరపయ్య, లకావత్ బాలాజీ, ఒరుగంటి యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా హస్తం పార్టీ : శ్రీచరణ్‌రెడ్డి





**కామేపల్లి, జూన్ 24 ప్రభాతవార్త:**
కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పోడు భూమిని గిరిజనులకు, ఆదివాసులకు అప్పగిస్తామని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్‌రెడ్డి చరణ్‌రెడ్డి అన్నారు.శనివారం మద్దులపల్లి గ్రామ పరిధిలోని ఊటవాగు ఆదివాసీ గ్రామంను సందర్శించి వారి సమస్యలను క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు. వారికి మంచి నీటి సౌకర్యంను అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపుతామన్నారు. చరణ్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కుటుంబ పాలనతో ఆగమైందని, దేశం ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముడు పోయిందని ఆరోపించారు. అటవీపై హక్కు స్వేచ్ఛ ఇస్తామని, సబ్బండ వర్గాల అభివృద్ధి లక్ష్యమని అన్నారు. .రానున్న రోజుల్లో ప్రజల అంతా ఏకమై బీఆర్‌ఎస్, బీజేపీలను తరిమికొట్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి,సొసైటీ డైరెక్టర్ గుజర్లపూడి రాంబాబు, ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ముక్తి సాంబశివరావు,కామేపల్లి మండల యూత్ అధ్యక్షుడు దేవుళ్ళ రామకృష్ణ, యువజన నాయకులు లావుడ్యా వినోద్, లావుడ్యా సాయికుమార్, బావ్‌సింగ్, జి.రవి, గ్రామస్తులు ముకేశ్, సమ్మయ్య, బీమయ్య, నర్సయ్య, కిషోర్, సన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎహెచ్‌ఆర్‌ఎ స్పెషల్ పే పెంపుదల ఉత్తర్వులు విడుదల చేయాలి

**కామేపల్లి, జూన్ 24 ప్రభాతవార్త:**
తెలంగాణ తొలి పిఆర్సీ 2018లో ఇవ్వవలసిన ఎస్‌సిఎ అలవెన్స్ కనీసం ఇప్పుడైనా విడుదల చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ కామేపల్లి హర్షం వ్యక్తం చేసింది.శనివారం ముచ్చర్ల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యవర్గ సమావేశంలో యుటీఎఫ్ మండల అధ్యక్షులుఎం.నర్సింహారావు,ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాస్‌రావు మాట్లాడు తూ అదే పీఆర్సీలో ఏజెన్సీలో పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధించి అదనపు హెచ్‌ఆర్‌ఏ జీవోని విడుదల చేయవలసి ఉందన్నారు.

## ఎల్లన్న ఆశయాలను కొనసాగిద్దాం

**కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 24**



సింగరేణి మండలం మాదారంలో ఎన్‌డి దళపతి ఎల్లన్న 27వ వర్ధంతి వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ అతివాద, మితవాద నయా రివజనిస్ట రాజకీయాలను వ్యతిరేకించి ప్రజాపంథా మార్గం ద్వారానే కార్మిక రాజ్యం సిద్ధిస్తుందని నమ్మి రుజువు చేసిన నేత ఎల్లన్న అని కొనియాడారు నమ్మిన సిద్ధాంత వెలుగులో కార్యకర్తలు పనిచేయడమే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు కోయల శ్రీనివాస్, వీరు. నరసింహారావు, కావేటి నాగేశ్వరరావు గడ్డం వెంకన్న, శివయ్య, నరేష్, సురేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పదివేల పెన్షన్ అమలు చేయండి



**వైరా,జూన్24,ప్రభాతవార్త:**
అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపికెఎంఎస్ ఆధ్వర్యంలో వైరా తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం వైరా డివిజన్ కార్యదర్శి కొల్లి నాగేశ్వరరావు, సిపిఐ(ఎంఎల్), ప్రజాపంథా వైరా డివిజన్ కార్యదర్శి కంకణాల అర్జున్‌రావులు మాట్లాడుతూ నిరుపేదలైన ఎస్టీ, ఎస్సీ వెనుకబడిన తరగతులు వారికి 57 సంవత్సరం వారికి కార్మికునికి రూ.10వేల పెన్షన్ ఇవ్వాలని, వ్యవసాయ కార్మికులకు చట్టం చేసి అమలుకు పూనుకోవాలని, నిరుపేదలకు 120 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని, సొంత స్థలం ఉన్నవారికి రూ.5లక్షలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని, వ్యవసాయ కార్మికులకు ట్రేడ్ యూనియన్ హక్కులు కల్పించాలని అన్నారు. ఈకార్యక్రమంలో కన్నెగంటి వెంకటి, సతీష్, నాగేశ్వరరావు, రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తానని కోటి వసూలు చేసిన మాయలేడి

### నేలన్నరగా పరారీలో-లబోదిబోమంటున్న బాధితులు

**వైరా,జూన్24,ప్రభాతవార్త:**



వైరా గురుకుల పాఠశాలలో ఔట్‌సోర్సింగ్‌లో అటెండర్ ఉద్యోగాలు ఇస్తానని సుమారు కోటి రూపాయలు వసూలు చేసి ఓ మాయలేడి ఉడాయించింది. దీంతో నగదు చెల్లించిన బాధితులు లబోదిబోమంటున్నారు. వైరా మండలం రెబ్బవరం గ్రామంలోని మహాత్మాజ్యోతిరావు పూలే బిసి వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో బాజి జ్యోతి అటెండర్‌గా పనిచేస్తుంది. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి 70 మంది వద్ద ఒక్కొక్కరి నుంచి రూ.1.50లక్షలు చొప్పున వసూలు చేసింది. ఉద్యోగంలో చేరిన తర్వాత మొదటి మూడు సంవత్సరాలు నెలకు రూ.25వేలు పర్మినెంట్ అయిన తర్వాత రూ.45వేలు జీతం వస్తుందని, బాధితులకు ఆశ చూపింది. నగదు చెల్లించి ఆరు నెలలు ఉద్యోగాలు ఇప్పించకపోవడంతో బాధితులు ఆమెపై ఒత్తిడి పెంచారు. దీంతో నెలన్నర క్రితం పరారైంది. ఇప్పటివరకు ఆమె ఆచూకి దొరకడం లేదు. 50 రోజులుగా విధులకు హాజరు కావడం లేదు.




## పోడు పత్రాలు పంపిణీ మాట తప్పిన ప్రభుత్వం

**కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 24**
పోడు సాగు రైతులకు పట్టాల పంపిణీ నిర్వహిస్తామని చెప్పిన ప్రభుత్వం దాట వేత దోరణి వ్యవహరిస్తుందని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు అన్నారు. సింగరేణి మండలం మాణిక్యారంలో శనివారం జరిగిన ఆదివాసి గిరిజన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామసబల తీర్మానం ప్రకారం హక్కు కల్పిస్తామన్న ప్రబుత్వం అమలు చేయడంలో నిర్ణయం మార్చుకున్నట్లు విమర్శించారు. పోడు సాగు చేసుకుంటున్న పేదలకు హక్కు కల్పిస్తామని సర్వేలు జరిపించి గ్రామసబలలో తీర్మానాలు చేసి నెలలు గడుస్తున్నాయన్నారు. ఎస్‌డిఎల్‌సి, డిఎల్‌సిలలో కేవలం గిరిజనులలో కొందిరికి మాత్రమే హక్కులు కల్పించారని ఆరోపించారు. డిఎల్‌సిలో ఆమోదం పొందిన హక్కు పత్రాలను 23వ తేదిన పంపిణీ చేస్తామని మంత్రి చెప్పిన మాటే తప్పారని అన్నారు. ఏజెన్సీలో పేదలకు పోడు భూములకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని లేకుంటే ప్రత్యక్ష ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కరపతి సీతారాములు, కురసం శ్రీను, కల్తీ రామచంద్రు, కరపతిలక్ష్మయ్య, పాయం ఎర్రయ్య, వరలక్ష్మీ, కౌసల్య, పూనెం బాబు త పాల్గొన్నారు.



## వైరా బరిలో కాంగ్రెస్ అభ్యర్థిని నేనే

**కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 24**
రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైరా నియోజకవర్గ బరిలో పోటీల నేనే ఉంటానని టిపిసిసి సభ్యులు వైరా నియోజకవర్గ నాయకులు రామచంద్రనాయక్ అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో శనివారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారేపల్లిలో మాట్లాడుతూ సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క పాదయాత్ర ఈ నెలాఖరులో ముగుస్తుందని ముగింపుసభకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ హాజరు అవుతారని అన్నారు. సింగరేణి మండలంలో బారీ సంఖ్యలో కార్యకర్తలను తరలిస్తామన్నారు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న విధానాలను ప్రతి ఇంటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు రాబోయే ఎన్నికల్లో తెలంగాణరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రబుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేసారు. గత కొన్ని సంవత్సరాలుగా వైరా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఎస్‌సి సెల్ అధ్యక్షులు మేదర వీరప్రతాపటోనీ, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు దారావత వినోద్ నాయక్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## కౌశిక్ రెడ్డి..నోరు అదుపులో పెట్టుకో..

### -సింగరేణి ముదిరాజ్ సంఘం

**కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 24**
ఎంఎల్‌సి పి కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసారని, నోరు అదుపులో పెట్టుకోవాలని శనివారం ముదిరాజ్‌ల సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలపి దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. ముదిరాజ్‌లను అసభ్యకరంగా బూతులు తిట్టడం నీ ఉనికికే మంచిది కాదని హెచ్చరించారు. ముదిరాజ్‌లు

## హోం మంత్రిని కలిసిన ఎమ్మెల్యే సండ్ర

### షాధీఖానా భవనాల శంకుస్థాపనకు ఆహ్వానించిన ఎమ్మెల్యే



సత్తుపల్లి,జూన్ 24, ప్రభాతవార్త:
ముస్లీం మైనార్టీ కులాల వారికి శుభ కార్యక్రమాలు నిర్వహించడానికి గాను సత్తుపల్లి నియోజకవర్గంలో మండల కేంద్రాల్లో నూతన షాధీఖానాలకు ప్రభుత్వం మంజూరు చేసిందని ఇట్టి భవనాల శంకుస్థాపన కార్యక్రమానికి రావాల్సిందిగా రాష్ట్ర హోంశాఖ మంత్రి మహ్మద్ అలీని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శనివారం కలిసి ఆహ్వానించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని హోంశాఖ మంత్రి కార్యాలయంలో స్వయంగా కలిసి ఆహ్వానించడం జరిగింది. సత్తుపల్లి నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ సహకారంతోసత్తుపల్లి, వేంసూరు,పెనుబల్లి, కల్లూరు మండల కేంద్రాలలో ముస్లీం, మైనార్టీలకు మంజూరైన నూతన షాధీఖానా భవనాల నిర్మాణ కార్యక్రమానికి రావాల్సిందిగా హోంమంత్రి మహ్మద్ అలీని ఆహ్వానించడం జరిగిందని ఎమ్మెల్యే సండ్ర పత్రికలకు తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి పట్టణంలో రూ. 2 కోట్లతో షాధీఖానా భవన నిర్మాణం, వేంసూరు మండల కేంద్రంలో రూ. 75 లక్షలతో, పెనుబల్లి మండల కేంద్రంలో రూ. 75 లక్షలతో, కల్లూరు మండల కేంద్రంలో రూ. 75 లక్షలతో నూతన షాధీఖానా భవనాల నిర్మాణాలకు ఇటీవల ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి భవనాలకు త్వరలో భూమి పూజ చేసి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

## సింగరేణి వ్యాప్తంగా ఐఎన్‌టియూసీ జెండా ఎగరాలి



సత్తుపల్లి,జూన్ 24, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సింగరేణి బొగ్గు గనులలో ఈ సారి జరిగే ఎన్నికలలో ఐఎన్‌టీయూసీ జెండా ఎగరవేయాలని, ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి ఆ సంఘం జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్‌లు పిలుపునిచ్చారు. శనివారం ఐఎన్‌టీయూసీ నారాయణగూడ కార్యాలయంలో కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక నిర్ణయాలపై పోరాటం తీవ్ర తరం చేయాలని సంజీవరెడ్డి, జనక్ ప్రసాద్‌లు పిలుపునిచ్చారు.సత్తుపల్లి జేవీఆర్ ఓసీ మరియు ఇతర ప్రాంతాల ఉపరిత గనుల్లో కాంట్రాక్ట్ కార్మికులు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో వెట్టిచాకిరి చేయిస్తున్నారని, వారిని వెంటనే క్రమబద్దీకరించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై ఒత్తిడి తెచ్చేలా ఐఎన్‌టీయూసీ తక్షణమే కార్యచరణ రూపొందించాలని, ఐఎన్‌టీయూసీ సెంట్రల్ కౌన్సిల్ సెక్రటరీ రావి నాగేశ్వరరావు, సత్తుపల్లి జేవీఆర్ ఓసీ ఆ సంఘం అధ్యక్షులు నీళపాల రామారావు కోర్ కమిటీలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం, సత్తుపల్లి ఏరియా ఐఎన్‌టీయూసీ నాయకులు త్యాగరాజు, ఆల్బర్ట్,నర్సింహారెడ్డి, రావి నాగేశ్వరరావు, నీలపాల రామారావు జాతీయ అధ్యక్షులు జి. సంజీవరెడ్డిని సన్మానించారు.

## టిఎస్ఆర్ ఈ ఆర్ఏను కలిసిన మున్సిపల్ చైర్మన్

సత్తుపల్లి,జూన్ 24, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (టిఎస్ఆర్ ఈ ఆర్ఏ) చైర్ పర్సన్‌గా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ఎన్. సత్యనారాయణ ఐఏఎస్‌గా నియమితులవ్వగా వీరిని హైదరాబాదులోని శనివారం వారి కార్యాలయంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో మున్సిపలన చైర్మన్ కూసంపూడి మహేష్, కమిషనర్ కోడూరి సుజాతలు మర్యాధ పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించిశుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సత్తుపల్లి పట్టణంలో కోట్లాది రూపాయలతో చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రగతి నివేదికను రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రచురించిన ఈ నివేదికను ఆయనకు అందజేశారు.



## డిపిఆర్ఓ శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి సంభాని




కల్లూరు, జూన్ 24, ప్రభాతవార్త
పట్టణ పరిధిలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన డిపిఆర్ఓ శ్రీనివాసరావు మాతృమూర్తి శీలం సరస్వతి ఇటీవల మృతిచెందగా శనివారం జరిగిన దశదిన కర్మకు మాజీ మంత్రి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ హాజరై సరస్వతి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్సీ డిపిటి కన్వీనర్ కొండూరు కిరణ్, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన దుర్గా ప్రసాద్, రామకోటయ్య, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, లింగయ్య, నరసింహారావు, పోతురాజు నరేంద్ర, మేకల ప్రసాద్, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానంబ చిత్రపటానికి నివాళులు



తల్లాడ, జూన్ 24, ప్రభాతవార్త
ఇటీవల మృతిచెందిన మండల సిపిఎం కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు మాతృమూర్తి జ్ఞానంబ చిత్రపటానికి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గీయులు నివాళులర్పించారు. పొంగులేటి వర్గానికి చెందిన సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి కొండూరు సుధాకర్ ఆధ్వర్యంలో నాయకులు సందర్శించి, మరణానికి గల కారణాలను రామలింగేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పగడాల లచ్చిరెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, గోవిందు శ్రీను, షేక్ యాకుబ్‌పాషా, తోట మురళి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ ప్రధమ వర్ధంతి గోడ పత్రిక ఆవిష్కరణ



తల్లాడ, జూన్ 24, ప్రభాతవార్త
ప్రజాపంథా మార్గ నిర్దేశకుడు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ డివి. కృష్ణ ప్రథమ వర్ధంతి గోడ పత్రికను శనివారం మండల కేంద్రమైన తల్లాడలో నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఖమ్మం జిల్లా నాయకులు ఎస్‌కె. లాల్‌మియా, తల్లాడ మండల సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు, మండల కమిటి సభ్యులు ధారావత్ రమణ, పఠాన్ నాగుల్‌మీరా, గురవయ్య, రవి, నరేష్, శ్రీను, రామారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త



## పోలింగ్ బూత్‌ల పరిశీలన



కల్లూరు, జూన్ 24, ప్రభాతవార్త
కల్లూరు మండల పరిధిలోని కప్పలబంధం, ముచ్చవరం, పేరు వంచ, చెన్నూర్లు, చిన్నకోరుకొండి, పెద్దకోరుకొండి, లింగాల, పాయ్‌పూర్, బత్తులపల్లి తదితర గ్రామాల్లో 62 బూత్‌లలో తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, సిబ్బంది పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. మంచినీటి సౌకర్యం, లైటింగ్, మరుగుదొడ్లు విశాలమైన వాతావరణం తదితర అంశాలపై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ స్టాలిన్, అన్వర్, విఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశి గమన పలకరింపులు



కల్లూరు, జూన్ 24, ప్రభాతవార్త
కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన కల్లూరు మాజీ మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు మాదిరాజు అన్న మాదిరాజు దంపతులు గత రెండు నెలల క్రితం అమెరికా పర్యటనకు వెళ్ళి స్వదేశానికి వచ్చి పెద్దకోరుకొండి గ్రామానికి రావడంతో శనివారం మండల జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, గ్రామ సర్పంచ్ వేము రత్తమ్మ, ప్రముఖ వైద్యులు వేము గంగరాజు, రైతు సమన్వయ సమితి సభ్యులు జాస్తి వెంకటేశ్వరరావు, గ్రామ ప్రముఖులు మచ్చా హనుమంతరావు, తాళ్ళూరు అచ్చయ్య, ఆర్ఎంపి వెంకటేశ్వరరావు, పాలకవర్గం, ప్రముఖులు, గ్రామస్థులు తదితరులు పలకరిస్తూ అభినందించారు.

## సాగుకు సమాయత్తమైన రైతులు



కల్లూరు, జూన్ 24, ప్రభాతవార్త
కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో వానాకాలం పంటలు సాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. మండలంలో 44 వేల ఎకరాల్లో పత్తి, వరి తదితర పంటలు సాగు చేసేందుకు కొందరు రైతులు దుక్కి దున్ని సిద్ధం చేశారు. మరి కొందరు పత్తి విత్తనాలు నాటారు. నారుమడులు సిద్ధం చేసి వడ్లను చల్లారు. కల్లూరు మండల పరిధిలోని వెన్నవల్లి, పెద్దకోరుకొండి, చిన్నకోరుకొండి, చెన్నూరు, యజ్ఞ నారాయణపురం, ముచ్చవరం, లింగాల, వాచ్యనాయక్ తండా, చంద్రుపట్ల, కల్లూరు, బత్తులపల్లి, పేరువంచ తదితర గ్రామాల్లో ఇప్పటికే నారుమడులు సిద్ధం చేసి వడ్లు చల్లారు. ఇప్పటికే వ్యవసాయ అధికారులు కల్లూరు, బత్తులపల్లి, ముచ్చవరం వద్ద ముందస్తుగా పంటలు వేయాలని అవగాహన కల్పించి ఉండటంతో ముందస్తుగా రైతులు సిద్ధమయ్యారు. ఈసారి ఎక్కువగా మెట్ట పంటలైన పత్తి పంటపై రైతులు ఎక్కువ మక్కువ చూపుతున్నారు. ఇప్పటికే ప్రణాళికాబద్ధంగా పంటల సాగుకు రైతులు సిద్ధమయ్యారు.

## అర్హులందరికి డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలి



*మరిపెడ, జూన్24, ప్రభాతవార్త*

అర్హులైన నిరుపేదలందరికి డబుల్‌బెడ్‌రూం ఇల్లు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మికసంఘం మండల అధ్యక్షుడు పుల్లూరు దేవయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని తాళ్లఊకల్ గ్రామంలో వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సొంతస్థలంలో ఇండ్లు కట్టుకునే వారికి కనీసం ఐదు లక్షలు అయితేనే కట్టుబడికి సరిపోతాయని, ప్రభుత్వం మొక్కుబడిగా మూడు లక్షలు ఇస్తామని చెప్పి చేతులు దులుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా 3లక్షల నుండి 5లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సంఘం ఆధ్వర్యంలో ముమ్మరంగా ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పద్మ, వెంకన్న, ఉప్పలమ్మ, సులోచన, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం సభను జయప్రదం చేయాలి



*కురవి, జూన్24, ప్రభాతవార్త*

ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని డోర్నకల్‌నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మాలోతు నెహ్రూనాయక్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండపల్లి రఘురాంరెడ్డిలు నాయకులతో కలసి మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నందున ధన్యవాదాలు తెలిపారు. ఆయన చేరికతో ఖమ్మంలో పదికి పది సీట్లు గెల్చుకోవడమే కాకుండా తెలంగాణవ్యాప్తంగా ప్రభావితం చేయగలరన్నారు. ఖమ్మంలో జరిగే బహిరంగసభను డోర్నకల్ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుగులోతు లాలునాయక్, జగదీష్, ఫకీరా, రాందాస్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న నాగార్జునపాఠశాలపై చర్యలు తీసుకోవాలి



*కురవి, జూన్24, ప్రభాతవార్త*

ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకొని స్కూల్ గుర్తింపును రద్దుచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్‌లు డిమాండ్ చేశారు. శనివారం సంఘం ఆధ్వర్యంలో పుస్తకాలు విక్రయిస్తున్న గది ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ.. స్కూల్ యాజమాన్యం తమ ఇష్టం వచ్చినట్లు అధిక ధరలకు పుస్తకాలు విక్రయిస్తున్నారన్నారు. పేదవిద్యార్థులు పుస్తకాల కొనలేక చదువు అందని ద్రాక్షలాగా మిగిలిందన్నారు. తక్షణమే సదరు పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతిబసు, కళ్యాణ్, మురళి, వీరేందర్, వాసు, జశ్వంత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్య.కా.హక్కుల సాధన కోసం పోరాడాలి



*నేలకొండపల్లి, జూన్ 24 ప్రభాతవార్త:*

వ్యవసాయ కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి సివై పుల్లయ్య పిలుపు నిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తోన్నాయని ఆయన విమర్శించారు. వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం సమగ్ర వేతన చట్టం అమలు చేయాలని, కనీస వేతనం రూ.600లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఏఐపికేఎంఎస్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం శనివారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ దార ప్రసాదుకు వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా సివై పుల్లయ్య మాట్లాడుతూ యాబై ఏళ్ళు దాటిన వ్యవసాయ కార్మికులకు ఐడి కార్డులు ఇచ్చి రూ.10వేలు జీవనభృతి ఇవ్వాలని, వ్యవసాయ కార్మికులకు ఇళ్ళ స్దలాలు కేటాయించి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.10లక్షలు ఇవ్వాలని, వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐపికేఎంఎస్ మండల కార్యదర్శి పగిడికత్తుల నాగేశ్వరరావు, సిపిఐఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి చిర్రా భిక్షం, పివైఎల్ నాయకులు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సాతానిగూడెంలో ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం

*కామేపల్లి, జూన్ 24 ప్రభాతవార్త:*

సాతానిగూడెంలో కాంగ్రెస్ పార్టీ నిర్మించిన నూతన పార్టీ జెండా దిమ్మెను ఆదివారం ఉదయం 9:30గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డిచే ఆవిష్కరిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి శనివారం తెలిపారు. గ్రామ పురవీధుల్లో బైక్ ర్యాలీతో పాటు ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలతో కూడిన డిక్లరేషన్ పత్రాలను అందజేస్తామన్నారు.రాజీవ్‌గాంధీ పేరున నిర్వహించే క్విజ్ కాంఫిటీషన్‌లో యువకులను పాల్గొనే విధంగా ప్రచారం నిర్వహిస్తామన్నారు.మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, పార్టీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, పార్టీ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సికిల్ సెల్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన అలవర్చుకోవాలి



*కామేపల్లి, జూన్ 24 ప్రభాతవార్త:*

సికిల్ సెల్ వ్యాధి స్క్రీనింగ్ పై డాక్టర్ నెల్లూరి చందన ఆధ్వర్యంలో కామేపల్లి రైతు వేదికలో శనివారం నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ కార్యక్రమం విజయవంతం అయింది.సికిల్ సెల్ వల్ల వచ్చే రుగ్మతలను ముందుగా తెలుసుకొని జాగ్రత్త పడడం ఎంతో అవసరం అన్నారు.ఈ కణాలు అర్ద చంద్రాకారంలో ఉంటాయని, కణాలకు ఆక్సిజన్ సరఫరా చేయ్యడంలో బాధ్యత వహిస్తుందని తెలిపారు.ఇది వారసత్వంగా సంక్రమించే ఒక రుగ్మత, ఇది ఎర్ర రక్త కణాలను (ఆర్‌బీసీఎస్) కొడవలి లేదా చంద్రవంక ఆకారంలోకి మారుస్తుందని అన్నారు. 5-15సంవత్సరాల పిల్లలను అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం నుండి పరీక్షలు జరుపుటకు అందరి సహాయ సహకారాలు అందించాలని డాక్టర్ చందన కోరారు.మండల లెవెల్ టాస్క్‌ఫోర్స్ మీటింగ్‌లో ప్రధానంగా సికిల్ సెల్ ఫలితంగా ఎర్ర రక్త కణాల సంఖ్య తగ్గుతుందని అది రక్తహీనతకు దారితీస్తుందని స్పష్టం చేశారు.దాని ప్రధాన సంకేతాలు, లక్షణాలు ఏమిటి..? సికిల్ సెల్ వ్యాధి పుట్టిన్నప్పటి నుండి ఉంటుంది కారణంగా కామెర్లు, దీని ప్రధాన కారణాలు ఏమిటి..? జన్యు లోపం కారణంగా సికిల్ సెల్ వ్యాధి నిర్దారణకు కొన్ని పరీక్షలు నిర్వహిస్తారని వివరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకట్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, హెచ్‌ఎం ఎం.ఉమాశంకర్, హెచ్ఇవో బి.దూప్‌సింగ్, ఎంఎల్‌హెచ్‌పిఎస్, ఎఎన్ఎంలు, సూపర్‌వైజర్స్, ఎల్‌టి ఉమామహేశ్వరావు పాల్గొన్నారు.




## సీపీఐలోకి పడమటి తండా ప్రజలు
## నేడు సీపీఐ బహిరంగ సభ

*ఖమ్మం (రూరల్), జూన్ 24, ప్రభాతవార్త :*

ఒకప్పుడు సీపీఐకి పెట్టని కోటలాంటింది. ఈ గ్రామం మధ్యలో అనేక రాజకీయ పార్టీలు పుట్టుకొచ్చిన ప్రజల విశ్వాసాన్ని చూరగొనలేకపోయాయి. మళ్ళీ గ్రామం కమ్యూనిస్టు ఉద్యమానికి బాసటగా నిలవనుంది. రాజకీయం వ్యాపారమయ్యే ప్రజా ప్రతినిధులే అమ్ముడు పోతున్న ప్రస్తుత తరుణంలో ఈ గ్రామస్తులు స్వచ్ఛందంగా కమ్యూనిస్టు పార్టీలో చేరేందుకు సిద్దమయ్యారు. అదే ఖమ్మం రూరల్ మండల పరిధిలోని పడమటి తండా గ్రామం. రజబ్లీ, పువ్వాడ నాగేశ్వరరావు శాసన సభ్యులుగా ఉన్నప్పుడు ఈ గ్రామం కమ్యూనిస్టు పార్టీకి దన్నుగా నిలిచింది. కారణాలు ఏమైనా కొద్ది కాలం కమ్యూనిస్టు పార్టీ దూరంగా ఉన్న గ్రామం ఇప్పుడు తిరిగి కమ్యూనిస్టు పార్టీలో చేరనున్నారు. గృహలక్ష్మి ఇంటి కోసమో, ఉదో ఒక బంధు వస్తుందనో లేదంటే అధికార పార్టీ నేతల మాయ మాటలకు ప్రజలు తరుణంలో వాటన్నింటిని తిరస్కరించి ఎర్రజెండా నీడన ముందుకు సాగాలని పడమటి తండా గ్రామ ప్రజలు నిర్ణయించుకున్నారు. ఎర్రజెండాకు తోడుగా ఉండటానికి నిర్ణయించుకుని ఆదివారం పెద్దఎత్తున పార్టీలో చేరనున్నారు. గతంలో హన్మంతు కృష్ణయ్య ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా పనిచేసినప్పుడు ఈ గ్రామం మొత్తం ఆయనకు దన్నుగా నిలిచేది తిరిగి ఆయన ఆశయ సాధన కోసం పునరంకితం కావాలని నిర్ణయించుకున్నారు. కమ్యూనిస్టు పార్టీలోకి పడమటి తండా గ్రామస్తులకు స్వాగతం పలికేందుకు ఖమ్మం రూరల్ మండల సమితి సిద్దమైంది.

*- నేడు బహిరంగ సభ....*

పడమటి తండా గ్రామంలో సీపీఐ భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. వందలాది కుటుంబాలు సీపీఐలో చేరుతున్న సందర్భంగా జరిగే ఈ బహిరంగ సభకు సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణకుమార్, జిల్లా నాయకులు పుచ్చకాయల కమలాకర్, మండల పార్టీ కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్‌తో పాటు రూరల్ మండల నాయకులు బహిరంగ సభలో పాల్గొననున్నారు.

## ప్రభుత్వ గురుకుల పాఠశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

*నేలకొండపల్లి, జూన్ 24 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి లోని సింగారెడ్డిపాలెం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని నేలకొండపల్లి మండల సిపిఎం ప్రతినిధి బృందం డిమాండ్ చేసారు. శనివారం నేలకొండపల్లి సమీపంలోని సింగారెడ్డిపాలెం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను స్దానిక మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి ఆధ్వర్యంలో సిపిఎం ప్రతినిధి బృందం సందర్శించారు. పాఠశాలలో ఉన్న బాత్రూమ్‌లను, టాయిలెట్స్‌ను, డైనింగ్‌హాల్ తదితర విభాగాలను వారు పరిశీలించారు. పాఠశాల విద్యార్థినులతో వారు మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ప్రిన్సిపాల్, వైస్‌ప్రిన్సిపాల్ అందుబాటులో లేకపోవడంతో ఆఫీస ఇంచార్జ సాయికిరణ్‌తో సమస్యల పై వారు చర్చించారు. తక్షణమే పాఠశాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కరించాలని, అవసరమైన మౌలిక వసతి

సౌకర్యాలను కల్పించాలని, పరిశుభ్రమైన మంచినీటిని అందించాలని, బాత్రూమ్‌లను, టాయిలెట్స్‌ను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన సిబ్బందిని నియమించాలని వారు డిమాండ్ చేసారు. విద్యార్థినులకు టిఫిన్, భోజనం అందించే విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల నాయకులు కట్టెకోల వెంకన్న, రచ్చ నర్సింహరావు, మందడపు మురళీకృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మీ, బండి

# విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలి

**-రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ రోనాల్డ్ రోస్**



**భద్రాచలం ప్రభాతవార్త:**

తల సిమియా, సికిల్ సెల్ ఎనీమియా ప్రాణాంతక జన్యు వ్యాధులు మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలలో ఎక్కువ శాతం ప్రబలే అవకాశం ఉన్నందున, గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి వ్యాధులను గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ రోనాల్డ్ రోస్ అన్నారు. శనివారం హైదరాబాదు నుండి రాష్ట్రంలోని ఐటీడీఏ ఆధ్వర్యంలో నడపబడుతున్న గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల ఆర్‌సిఓలు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, డిటిడిఓలతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తలసీమియా, సికిల్ సెల్ ఎనీమియా ప్రాణాంతక జన్యు వ్యాధులు గురుకుల పాఠశాలలు ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు వంశపారంపర్యంగా సంక్రమించవచ్చునని, అందుకు సంబంధిత అధికారులు ప్రతి పాఠశాలలోని పిల్లలకు రక్త పరీక్షలు చేయించి, వ్యాధి లక్షణాలు ఉన్నవి లేనివి చూడాలని అన్నారు. తల సేమియా వ్యాధి లక్షణాలు రక్తహీనత, నీరసం, బరువు తగ్గడం, కామెర్లు, కాలేయం, ప్లీ హం వ్యాకోచించడం వంటివి జరుగుతాయని అన్నారు. సికిల్ సెల్ అనగా సికిల్ సెల్లో గుండ్రంగా ఉండవలసిన ఎర్ర రక్త కణాలు కొడవలి ఆకారంలోకి మారి ప్రోటీన్ల నిర్మాణాన్ని దెబ్బ తీస్తుందని, సాధారణ ఎర్ర రక్త కణాలు ఆరోగ్యంగా గుండ్రగా సాగే గుణాన్ని కలిగి ఉంటాయని, జీవితకాలం 120 రోజులు సికిల్ సెల్ వలన రక్తంలో రక్తప్రసరణ సరిగ్గా జరగక కణజాలం దెబ్బతీస్తుంది. ఫలితంగా నొప్పి కలుగుతుందని అన్నారు. ఎవరైనా విద్యార్థిని, విద్యార్థులు ఇటువంటి రుగ్మతలకు సంబంధించిన లక్షణాలు ఉంటే వెంటనే ఆ పాఠశాలల్లో మెడికలన క్యాంపులు నిర్వహించి పిల్లలందరికీ రక్త పరీక్షలు చేయించాలని, అందుకు ప్రిన్సిపాల్‌లు, హెచ్‌ఎంలు, వార్డెన్లు ప్రత్యేక బాధ్యత తీసుకొని పిల్లల యొక్క మానసిక స్థితిగతులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, వర్షాకాలంలోనే వాతావరణం మార్పు వలన వ్యాధులు ప్రబలుతాయని, అందుకు తప్పనిసరిగా ప్రతి పాఠశాలలో వైద్య బృందాలను పంపి అందరికీ రక్త పరీక్షలు చేయించాలని, అలాగే పాఠశాలలోని పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, నీరు కలుషితం కాకుండా చూడాలని, సంబంధిత ఆర్సిఓలు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, డిటిడిఓలు వారి పరిధిలోని అన్ని పాఠశాలలను పర్యవేక్షిస్తూ ఉండాలని, పిల్లల యొక్క మానసిక ఆరోగ్య స్థితిగతులను తెలుసుకుంటూ ఉండాలని అన్నారు. అనంతరం ఇన్చార్జి ఆర్‌సిఓ గురుకులం డేవిడ్‌రాజు మాట్లాడుతూ.. 2017 సంవత్సరంలో 64 ఇన్స్టిట్యూషన్‌లో 1085 పిల్లలకి రక్త పరీక్షలు చేయించామని, అందరికీ పాజిటివ్గా వచ్చాయని, ఇప్పటివరకు ఇటువంటి కేసులు ఏమీ లేవని, తమరి సూచనల ప్రకారం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న గురుకుల పాఠశాలలు, కళాశాలలు, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్వాడీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు, చిన్నారులకు, 34 పిహెచ్సి పరిధిలోని 102 వైద్య బృందాలను పంపి ప్రతిరోజు 5100 మంది పిల్లలకు రక్త పరీక్షలు చేసేలా ఏడిఎంహెచ్‌ఓను సంప్రదించి ప్రణాళికలు సిద్ధం చేశామని ప్రిన్సిపాల్ సెక్రెటరీకి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ అలివేలు మంగతాయారు, ఏవో నరేందర్, హెచ్‌ఈఓ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారా మచంద్ర స్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## కేస్ స్టడీగా సిములేటర్ సిస్టం

**- అన్ని వసతులతో ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు**

**- ప్రారంభోత్సవంలో పాల్గొన్న జెన్కో సీఎండీ ప్రభాకర్‌రావు**

**పాల్వంచ, జూన్ 24 – ప్రభాతవార్త:**

ఒక కేస్ స్టడీగా తీసుకొని 800 మెగావాట్ల సిములేటర్ సిస్టమ్‌ను ప్రారంభించడం జరిగిందని, ఇది అందరి కృషితోనే సాధ్యమైందని జెన్కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావు అన్నారు. పాల్వంచలోని కేటీపీఎస్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... అన్ని వసతులతో ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం 44 రూమ్‌లు, సుమారు వంద మందికి వసతి కల్పించడం జరుగుతుందని, మంచి ఫ్యాకల్టీతో ట్రైనింగ్ సెంటర్ నిర్వహణ జరుగుతుందని చెప్పారు. అదే విధంగా సిమలేటర్ సిస్టంతో పాటు జిమ్ సెంటర్, టేబుల్ టెన్నిస్, డైనింగ్ హాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీపీఎస్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, ఐఆర్‌టీఎస్ పీఆర్‌కే రావు, డైరెక్టర్ సచ్చిదానందం, వెంకటరాజం, డైరెక్టర్ ఆఫ్ హెచ్‌ఆర్ అశోక్ కుమార్, బి.లక్ష్మయ్య, ఏ.అజయ్ (డైరెక్టర్ సివిల్) తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు గమనిస్తుండాలి



**-ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్**

**భద్రాచలం ప్రభాతవార్త:**

వర్షాకాలం ప్రారంభమై నందున వంటగదితో పాటు తరగతి గదులు పాఠశాల ఆవరణ చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసి విద్యార్థినిల యొక్క ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి(జనరల్) ఇన్చార్జి డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్ రాజ్ అన్నారు. శనివారం భద్రాచలంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి వంట గదులు, స్టోర్ రూమ్, మంచినీటి ట్యాంక్, రేషన్ బియ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆకస్మికంగా వాతావరణం మార్పు వలన విద్యార్థినిలు అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున సంబంధిత హెచ్‌ఎం, వార్డెన్లు వారి యొక్క కదలికలను గమనిస్తూ ఉండాలని, ఎవరైనా విద్యార్థినిలు అనారోగ్యానికి గురైతే వెంటనే వైద్య పరీక్షలు చేయించాలని అన్నారు. విద్యార్థినిలకు మెనూ ప్రకారం వేడి ఆహార పదార్థాలను మాత్రమే వడ్డించాలని, నిల్వ ఉన్న ఆహార పదార్థాలను పొరపాటున కూడా వారికి వడ్డించకూడదని అన్నారు. వర్షాలు కురుస్తున్నందున ప్రతిరోజు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరిస్తూ ఉంటాయని, విద్యార్థినిలు రాత్రిపూట బయటకి రాకుండా చూడాలని అన్నారు. ముఖ్యంగా వంట గది, డైనింగ్ హాల్, డార్మెటరీ రూమ్, ప్రతిరోజు రెండు పూటలా శుభ్రం చేయాలని, మంచినీరు కలుషితం కాకుండా చూడాలని, అలాగే తగినన్ని మందులు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. అనంతరం తరగతి గదులను పరిశీలించి విద్యార్థినిలతో మాట్లాడుతూ.. టెస్ట్ బుక్స్, నోట్ బుక్స, స్టడీకి సంబంధించిన మెటీరియల్, యూనిఫామ్స్ అన్ని సరఫరా చేసామని, అందరి దగ్గర ఉన్నవి లేనివి అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా మానసికంగా, శారీరకంగా ఏమైనా రుగ్మతలు ఉంటే వెంటనే హెచ్‌ఎంకు తెలియజేయాలని విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్‌ఎం శ్రీదేవి, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

